Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 10
గురువారం, అక్టోబరు 30, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## అమెజాన్‌లో ఉద్యోగుల కోతలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 29 : ప్రపంచవ్యాప్తంగా 14,000 మంది తన కార్పొరేట్ ఉద్యోగులకు మంగళవారం లేఆఫ్ ప్రకటించిన ఈ-కామర్స్, టెక్నాలజీ దిగ్గజం అమెజాన్ అందులో భాగంగా భారత్‌లోని 800-1000 మంది కార్పొరేట్ ఉద్యోగులకు పింక్ స్లిప్పులు ఇచ్చే అవకాశం ఉంది. కృత్రిమ మేధ వినియోగాన్ని పెంచడం, వ్యాపార ఖర్చులను తగ్గించడం వంటి చర్యల నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవాలని కంపెనీ నిర్ణయించింది. దాదాపు 30,000 మంది ఉద్యోగులకు లేఆఫ్‌లు ఇవ్వాలని భావిస్తున్న అమెజాన్ ఇందులో భాగంగా తొలిగా 14,000 మంది ఉద్యోగులను తొలగిస్తూ ఈమెయిల్స్ జారీచేసింది. భారత్‌లో చేపట్టనున్న ఉద్వాసనలు ప్రధానంగా ఫైనాన్స్, మార్కెటింగ్, మానవ వనరులు, టెక్ విభాగాలలో జరిగే అవకాశం ఉనట్లు సంబంధిత వ్యక్తులు తెలిపారు. అమెజాన్‌కు చెందిన గ్లోబల్ టీమ్ పరిధిలో పనిచేసే ఉద్యోగులపైనే వేటు పడవచ్చని వారు చెప్పారు.




## కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి
# అధిక మొత్తంలో కేంద్ర నిధులు

- 15వేల మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్లు
- అంగన్వాడీ టీచర్లకు ఉచితంగా ట్యాబ్స్
- కేంద్ర పథకాల నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్లించవద్దు
- ప్రభుత్వాసుపత్రుల్లో మందులకు నిధులు ఇస్తాం
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు
- మంజూరైన పనులు ద యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, దిశ కమిటీ చైర్మన్ బండి సంజయ్ కుమార్

కరీంనగర్,అక్టోబర్ 29 (వాయిస్ టుడే):పార్టీలకు అతీతంగా అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, రాష్ట్రంలో అత్యధికంగా కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర నిధులు తీసుకువచ్చామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి, జిల్లా అభివృద్ధి, కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ (దిశ) చైర్మన్ బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల అభివృద్ధి, కోఆర్డినేషన్,మానిటరింగ్ కమిటీ (దిశ)సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్,కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి ఎన్నో నిధులు మంజూరు చేయించి పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఏ పార్టీకి చెందిన వారైనా నియోజకవర్గ అభివృద్ధికి సలహాలు, సూచనలు ఇవ్వవచ్చని తెలిపారు. రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులే కారణమని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని

(మిగతా 2వ పేజీలో)

## రైతులకు నష్టం వాటిల్లకుండా
# తగిన జాగ్రత్తలు

- ధాన్యం కొనుగోళ్లు కేంద్రాలలో తగిన ఏర్పాట్లు
- అధికారులు, సిబ్బంది అప్రమత్తం గా వుండాలి
- తుఫాన్ ప్రభావంపై సీఎం రేవంత్ సమీక్ష



హైదరాబాద్ : మొంథా తుపాన్ ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. వరి కోతల సమయం కావడంతో పాటు పలు చోట్ల కళ్లాల్లో ధాన్యం ఆరబోసిన నేపథ్యంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాల్లోనూ తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్, ఉమ్మడి నల్గొండ జిల్లాల్లో మొంథా తుపాన్ ప్రభావం అధికంగా ఉండగా, హైదరాబాద్ సహా ఇతర జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురుస్తుండడంతో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జంక్షన్లో గోల్కొండ ఎక్స్ప్రెస్, గుండ్రాతిమడుగు స్టేషన్లో కోణార్క్ ఎక్స్ప్రెస్ నిలిచిపోవడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు దారిమళ్లించిన నేపథ్యంలో ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. తుపాన్ ప్రభావం అధికంగా ఉన్న జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సమన్వయంతో

(మిగతా 2వ పేజీలో)

## జూబ్లీహిల్స్ ఎలక్షన్స్
# సీన్.. మళ్లీ రిపీట్ అవుతుందా




హైదరాబాద్, అక్టోబరు 29, (వాయిస్ టుడే )

తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాలపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ ఎస్, బీజేపి కోటి ఆశలు పెట్టుకున్నాయి. భవిష్యత్ వ్యూహాలకు ఈ ఫలితాలే ఊతం కాబోతున్నాయి. ఇక్కడ గెలుపు లెక్కలు రాబోయే రోజుల్లో తెలంగాణలో ఆయా పార్టీల భవిష్యత్ ను డిసైడ్ చేయబోతున్నాయి. ముఖ్యంగా అధికార పార్టీ పని తీరుకు కొలమానం కాబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీల విమర్శలకు రేటింగ్ ఇవ్వబోతున్నాయి. 2009లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఖైరతాబాద్ నుంచి విడిపోయిన ప్రత్యేక నియోజకవర్గంగా జూబ్లీహిల్స్ ఏర్పడింది. 2009లో అప్పటి ఎమ్మెల్యే పీజేఆర్ మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికలు రావడంతో పీజేఆర్ కొడుకు విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేయడం, తండ్రికి ఉన్న అపారమైన పొలిటికల్ మైలేజ్, మాస్ ఫాలోయింగ్ తోడు సానుభూతి కలిసిరావడంతో విష్ణువర్ధన్ రెడ్డి విజయం సాధించారు. ఆ తరువాత 2014లో వచ్చిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి పొత్తులో భాగంగా టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన మాగంటి గోపీనాథ్ విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో మాగంటి గోపీనాథ్ 30.78శాతం ఓట్ షేర్‌తో అంటే 50,898 ఓట్లు సాధించారు. ఇదే ఎన్నికల్లో ఎంఐఎం అభ్యర్థిగా బరిలోకి దిగిన నవీన్ కుమార్ యాదవ్ 25.19 ఓట్ షేర్ తో 41,656 ఓట్లు సాధించి రెండో స్థానంలో నిలిచారు. ఒక్కమాటలో చెప్పాలంటే మాగంటి గోపీనాథ్‌కు గట్టిపోటీ ఇచ్చారు నవీన్ కుమార్. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీపడుతున్నారు. 2014 ఎన్నికల తరువాత

(మిగతా 2వ పేజీలో)

## కాంగ్రెస్కు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదు



హైదరాబాద : తెలంగాణ భవన్ లో జరిగిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గోన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ రెండేళ్ల నుంచి రాష్ట్రంలో అహనా పెళ్లంట సినిమా నడుస్తోంది. ఆ సినిమా తరహాలోనే కోడిని చూపించి.. అదే చికెన్ బిర్యాని. ఆ కోడి పేరే ఆరు గ్యారెంటీలు. నిన్న యూసఫ్గూడకు వెళ్లారు.. అదేదో పిలిచినట్లే రేవంత్ రెడ్డి అక్కడికి వెళ్లారు. మన సన్మానం మనమే చేపించుకోవడం అంటే అదే. నేను చెప్పిన ప్రతిమాట నిలబెట్టుకుంటా అని నేనేమి చెప్పట్లేదు అని ఆ మీటింగ్ చివర్లో రేవంత్ రెడ్డే చెప్పేశారు. కాంగ్రెస్కు ఓటేయాలనే ఉత్సాహం ఎవ్వరిలోనూ కనిపించడం లేదు. రాష్ట్రంలో ధాన్యం పత్తి కొనుగోలు చేసే పరిస్థితే లేదు. బోనస్ లేదు.. పెట్టుబడి సాయం లేదు.. విత్తనాలు లేవు.. ఎరువులు లేవు. ఎరువుల కోసం లైన్లో నిలబడి రైతు చనిపోయిన పరిస్థితి కూడా చూశామని అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను కూడా మోసం చేశారు. మంత్రులు అబద్ధాలు చెబితే కనీసం అతికేటట్లు కూడా లేవు. మొత్తం మీద ఇప్పటి వరకు ఇచ్చినవి ఆరు, ఏడు వేలు కూడా లేవు. యువతులకు స్కూటీ అన్నారు.. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని మాట తప్పారు. ఈ పైసలు ఎక్కడికి పోయాయని మహిళలు ఎదురు చూస్తున్నారు. ఫ్రీ బస్ అని చెప్పి మహిళలకు ఫ్రీ ఇచ్చి.. పురుషులకు రేట్లు పెంచారు. భార్యకు ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి ఆ డబ్బులు లాక్కుంటున్నారు. తులం బంగారం ఇచ్చే బాపతు కాదని మేం ముందే చెప్పాం.. అదే నిజమైంది. ఇందిరమ్మ రాజ్యం అని ఒక్క ఇల్లు కట్టలేదు కానీ.. వేలాది ఇళ్లు మాత్రం కూల్చేశారు. పెద్దల ఇల్లు కనిపించవు.. రేవంత్ రెడ్డి అన్న ఇల్లు కనిపించదు.. పేదల ఇల్లు కూలగొట్టేశారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్లో బీఆర్ఎస్ను గెలిపించాలని అన్నారు.



## హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరణ

అమరావతి,29 అక్టోబరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు బుధవారం నేలపాడులోని రాష్ట్ర హైకోర్టు మొదటి కోర్టు హాల్లో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ జస్టిస్ సుబేందుతో న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేయించారు. కలకత్తా హైకోర్టు నుండి జస్టిస్ సుభేందు ఏపి హైకోర్టుకు న్యాయమూర్తిగా బదిలీపై వచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హైకోర్టు న్యాయ మూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడిషనల్ సొలిసిటర్ జనరల్

(మిగతా 2వ పేజీలో)

# నా వెనుక ఎవరు లేరు

## నా రాజీనామా అమోదించాలని అడుగుతునే వున్నా: ఎమ్మెల్సీ కవిత



మహబూబ్ నగర్ : కవిత ఇండిపెండెంట్. నా వెనుక ఎవరు లేరు. నా ముందు ప్రజలు ఉన్నారు. కొత్తగా వచ్చిన వారిపై ఆరోపణలు, అనుమానాలు, అవమానాలు ఉంటాయని ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ వాళ్లు నేను బీజేపీ బీ టీమ్ అని, బీజేపీ వాళ్లు కాంగ్రెస్ బీ టీమ్ అని అంటారు. బీఆర్ఎస్ వాళ్లు ఏదేదో ఆరోపణలు చేస్తూనే ఉన్నారు. అయితే నా నడక ద్వారా నా స్టాండ్ ఏంటో ప్రజలకు అర్థమవుతుంది. అందుకు కొంత సమయం పడుతుంది. నీళ్లు, నిధులు, నియామకాలు విషయంలో రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నీళ్ల విషయంలో మహబూబ్ నగర్ కు చారిత్రాక అన్యాయం చేస్తున్నారు రేవంత్ రెడ్డి. ఆయనను ప్రజలు క్షమించరు. నియామకాల్లో 8 మంది నాన్ లోకల్స్ కు గ్రూప్-1 లో ఉద్యోగాలు ఇచ్చారు. దీనిపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కు లేఖ రాశాను. నిధుల విషయంలోనూ అన్యాయమే చేస్తున్నారు. రెండున్నర లక్షల కోట్లు అప్పు తెచ్చారు. అయినా ఆరు గ్యారంటీలు అమలు చేయటం లేదని అన్నారు.

తెచ్చిన డబ్బులు మిస్ యూజ్ అయ్యాయి. వాటి గురించి ప్రశ్నిస్తాం. జాగృతి తరఫున షాడో కేబినెట్ వేస్తాం. కేబినెట్ లో ఉన్న వారిని నీడలా వెంటాడుతాం. ప్రజలకు చేయాల్సిన పనులను చేయిస్తాం. దగాపడ్డ ఉద్యకారుల్లో నేను కూడా బాధితురాలినే. ఆడబిడ్డలు అని చెప్పరు.

గుంభనంగా అభివృద్ధి జరగాలని ఎన్నో విషయాలను బయటకు చెప్పలేదు. గతంలో కన్నా కూడా ఇప్పుడే ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. దగాపడ్డ ఉద్యమకారుల మంచి చేయాలనే నా ఈ ప్రయాణం. గతంలో కొన్ని పనులు చేయించలేకపోయాను. అమరవీరులందరికీ న్యాయం జరగలేదని అన్నారు.

అందుకే అమరవీరుల కుటుంబాలకు కోటి రూపాయలు ఇప్పించాలని పోరాటం చేస్తున్నా. నేను ఒక పని పెట్టుకుంటే ఆ కమిట్ మెంట్ ఎలా ఉంటుందో త్వరలోనే తెలుస్తుంది. బతుకమ్మ ఎత్తుకొని మొత్తం ప్రపంచానికి పరిచయం చేశాను. అలాంటి కమిట్ మెంట్ తో పనిచేస్తాను. నా రాజీనామా యాక్సెప్ట్ చేయండి నేను అడుగుతూనే ఉన్నా. కాంగ్రెస్ వాళ్లకు ఏం రాజకీయం ఉందో? నా రాజీనామా యాక్సెప్ట్ చేస్తే పార్టీ మారిన ఎమ్మెల్యేల రాజీనామాలు యాక్సెప్ట్ చేయాల్సి ఉంటుందేమో?

నేను లోకల్ బాడీ ఎమ్మెల్సీ ని. ఇప్పుడు లోకల్ బాడీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో కూడా తెలియదు. నాకు బీఆర్ఎస్ తో సంబంధం లేదు. బీఆర్ఎస్ ద్వారా వచ్చిన

(మిగతా 2వ పేజీలో)

# యోగి మార్క్ ప్రచారంలో కమలం

హైదరాబాద్, అక్టోబరు 29, (వాయిస్ టుడే )

తెలంగాణలో యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గేర్ మార్చింది. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచారంలో దూకుడు పెంచింది. అందులో భాగంగా యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ మార్క్ ప్రచారాన్ని తెలంగాణలోనూ చేపట్టి ప్రజలకు చేరువవ్వాలని ప్లాన్ చేసి.. దాన్ని ఇంప్లిమెంట్ చేసింది. ఈ ప్రచారంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లంతా పాల్గొన్నారు. పోలింగ్ బూత్ డివిజన్లను 78 శక్తి కేంద్రాలుగా విభజించుకుంది బీజేపీ. ఒక్కో శక్తి కేంద్రంలో 6 నుంచి 8 పోలింగ్ బూత్ లు ఉన్నాయి. ఏ పోలింగ్ బూత్ లో ఎవరు ప్రచారంలో పాల్గొనాలనే అంశంపై బీజేపీ రాష్ట్ర నాయకత్వం జాబితా సిద్ధం చేయగా.. దాని ప్రకారం క్యాంపెయిన్ చేశారు. తెలంగాణలో కార్పెట్ బాంబింగ్ :. గతంలో ఎన్నడూ లేనివిధంగా జూబ్లీహిల్స్ బైపోల్ లో కమల దళం కొత్త తరహా ప్రచారానికి శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాజకీయాల్లో మొదటిసారిగా కార్పెట్ బాంబింగ్ కార్యక్రమం నిర్వహించింది. కుండపోత వర్షానికి క్లౌడ్ బరెస్ట్ అన్నట్లు రాజకీయాల్లో ఒక్కసారిగా అలాంటి ప్రభావంతమైన ప్రచార కార్యక్రమాన్ని చేపట్టడాన్ని కార్పెట్ బాంబింగ్ అంటారట. ఇది ఉత్తరాది రాష్ట్రాల్లో ప్రాచుర్యంలో ఉన్నా తెలుగు రాష్ట్రాల్లో ఇదే మొదటిసారి అని బీజేపీ నేతలు చెబుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్టార్ క్యాంపెయినర్స్ 40 మందితో పాటు రాష్ట్ర నేతలందరూ ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ప్రచారంలో వెనకబడ్డారు అనే ఆరోపణలను పటాపంచలు చేసినట్టైందంటున్నారు కమలం పార్టీ నేతలు. సరే అది అలా ఉంచితే%ొ% జూబ్లీహిల్స్ బైపోల్‌లో కమలం పార్టీ గెలుపు బాధ్యతను కిషన్‌రెడ్డి ఒక్కడే తన భుజాలపై మోస్తున్నాడా? అంటే ఔననే సమాధానం వస్తోంది. సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్:. ఎన్నికల ప్రచారంలో ముఖ్య నేతలు ఎక్కువ సంఖ్యలోనే పాల్గొంటున్నా.. ఇదంతా ప్రణాళికాబద్ధంగా జరుగుతుందా లేదా అన్న సందేహాలు పార్టీ నాయకుల్లో వ్యక్తమౌతున్నాయట. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉండడంతో ఇక్కడ పార్టీ అభ్యర్థిని గెలిపించుకునే భారమంతా ఆయనపైనే పడుతోంది. పార్టీ గెలిచినా ఓడినా బాధ్యత అంతా కిషన్‌రెడ్డిదే అనే ప్రచారం పార్టీలో సాగుతోందట. దీంతో కిషన్‌రెడ్డి ఈ ఎన్నికను సవాల్‌గా తీసుకున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. ప్రస్తుతం కిషన్‌రెడ్డి మార్గదర్శనంలోనే ఎన్నికల ప్రచారం జరుగుతోంది. కొన్ని నెలలుగా కిషన్‌రెడ్డి ఈ నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడంతో పాటు పలు కార్యక్రమాలను ఇక్కడి నుంచే ప్రారంభించారు. డివిజన్లవారీగా ఇన్‌చార్జిలను నియమించి ప్రచారం చేపడుతున్నారు. గత ఎన్నికల్లో ఇక్కడ నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన లంకల దీపక్‌రెడ్డికి 25 వేలకు పైగా ఓట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో కూడా ఆయనకే పార్టీ టికెట్ ఇవ్వటంతో ఈసారి కచ్చితంగా మెరుగైన ప్రదర్శన చూపడంతోపాటు గెలుపు వాకిట నిలిచే అవకాశాలు కొట్టిపారేయలేమని కమలం నేతలు అంటున్నారు. గెలిచినా.. ఓడినా బాధ్యత ఆయనదే:. ఇక జూబ్లీహిల్స్ బైపోల్ అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు అన్నీ కిషన్ రెడ్డి భుజాలపై ఉన్నాయి.



ఇదే అంశంపై ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ కామెంట్ కూడా చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకెలాంటి బాధ్యత లేదని, పూర్తి బాధ్యత కిషన్ రెడ్డిదేనని చెప్పుకొచ్చారు. అయితే జూబ్లీహిల్స్ టికెట్ విషయంపై కిషన్ రెడ్డి, రాంచందర్ రావుల మధ్య వార్ నడిచిందనే ప్రచారం జరిగింది. కిషన్ రెడ్డి ఫైనల్ చేసిన అభ్యర్థిని రాంచందర్ రావు తిరస్కరించడంతో ఆ పంచాయితీ కాస్త హైకమాండ్ కు చేరినట్లుగా కూడా పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అభ్యర్థి అంశంలో ఎన్ని ప్రచారాలు జరిగినప్పటికి ఫైనల్ గా కిషన్ రెడ్డి పంతమే నెగ్గిందనే టాక్ నడిచింది. ఏమైనా కిషన్ రెడ్డికి ఈ బైపోల్ ప్రతిష్టాత్మకంగానే మారనుంది. అభ్యర్థి ఎంపిక నుంచి గెలుపు వరకు పార్టీ అన్ని బాధ్యతలు కిషన్ రెడ్డిపైనే మోపడం వెనక ఏం జరిగిందనే టాక్ నడుస్తోంది. సెమీ ఫైనల్ అంటూ బీజేపీ నేతల ప్రచారం:. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వచ్చే శాసన సభ ఎన్నికలకు సెమీ ఫైనల్ అంటూ నేతలు బీజేపీ నేతలు ప్రచారం చేస్తున్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ అధికారంలోకి రావాలంటే జూబ్లీహిల్స్ విజయంతో నాంధి పలకాలని పార్టీ నాయకత్వం చెబుతోంది. జీహెచ్‌ఎంసీ పరిధిలో కాంగ్రెస్‌కు ఎమ్మెల్యేలు లేరు, కార్పొరేటర్లు అంతంతే. బీఆర్‌ఎస్‌కు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు ఉన్నా ప్రస్తుతం ఆ పార్టీ అధికారంలో లేదు. దీంతో వచ్చే ఏడాది జీహెచ్‌ఎంసీలో బీజేపీ జెండా ఎగురవేయాలని క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారట. జీహెచ్‌ఎంసీలో, రాష్ట్రంలో బీజేపీ కుర్చీ దక్కించుకోవాలంటే జూబ్లీహిల్స్‌లో విజయం సాధించాలని నేతలు భావిస్తున్నారట.

# వివాదాల్లో మంత్రి జూపల్లి

మహబూబ్ నగర్, అక్టోబరు 29, (వాయిస్ టుడే )

ఇటీవల తరుచుగా వివాదాల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు ఎందుకు ఉంటున్నారు. ఆయనకు ఆయనే వివాదాలను కోరి తెచ్చుకుంటున్నారా? లేక ఎవరైనా మంత్రిని టార్గెట్ చేశారా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఎందుకు అంటే.. ఇటీవల కొన్ని పత్రికలు మంత్రి జూపల్లి కొన్ని ప్రభుత్వ శాఖలపై ఆర్టీఐ దరఖాస్తులు వేసినట్లుగా వార్తలు ప్రచురించాయి. ప్రధానంగా భూముల కేటాయింపులు, టెండర్లపైనే ఆరా తీసినట్టు అందులో రాసుకొచ్చారు. ఏ భూములు ఎవరికి.. ఏ కంపెనీ ఎంతకు కోట్ చేసిందని కూపీ లాగారని కథనాలు రాశాయి కొన్ని వార్తా పత్రికలు. సమాచారం ఇవ్వకపోతే అధికారులకు దమ్కీలు కూడా ఇచ్చారని రాశాయి. అంతే కాదు భవిష్యత్ ప్రణాళికలో భాగంగానే వివరాలు సేకరిస్తున్నారని.. ప్రచురించాయి. ఇది ప్రభుత్వంలో చర్చకు దారి తీసిందట. సచివాలయంలోనూ దీనిపై గుసగుసలాడుకుంటున్నారట. ఆర్టీఐ అస్త్రాల ఆరోపణలపై రియాక్ట్ అయిన జూపల్లి:. అయితే ఆర్టీఐ అస్త్రాలు.. అనే ఆరోపణలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్ట్రాంగ్‌గా రియాక్ట్ కావాల్సి వచ్చింది. తనపై పని కట్టుకుని ఒక వర్గం మీడియా, సోషల్ మీడియా దుష్ప్రచారం చేస్తోందని జూపల్లి మండిపడ్డారు. వికృత రాజకీయాలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు పిర్యాదు చేయడంతో పాటు పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. ఆర్టీఐ ద్వారా కొన్ని శాఖలకు సంబంధించిన సమాచారాన్ని అడిగించినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని జూపల్లి ఫైర్ అయ్యారు. తన పరువుకు భంగం కలిగించేలా, అప్రతిష్ఠపాలు చేసేందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా కుట్ర పన్నుతున్నారన్నారు. ఆ వార్తను ప్రచురించిన సంస్థలు, సోషల్ మీడియా పోస్టుల వెనుక ఉన్న బాధ్యులైన వ్యక్తులపై పరువు నష్టం దావా దాఖలు చేస్తానంటు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు మంత్రి జూపల్లి. టెండర్ల ప్రక్రియలో జూపల్లి, రిజ్వీకి మధ్య వార్ :. ఇలా వివాదాల నేపథ్యంలో మంత్రి జూపల్లిని టార్గెట్ చేస్తున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్ శాఖలో దాదాపు 100 కోట్ల విలువైన హై-సెక్యూరిటీ హోలోగ్రామ్ లేబుల్స్ టెండర్ల ప్రక్రియలో మంత్రి జూపల్లికి, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీకి మధ్య తీవ్ర విభేదాలు వచ్చాయి. రిజ్వీ ఉద్దేశపూర్వకంగా టెండర్ల ప్రక్రియను ఆలస్యం చేశారని, దాని వల్ల పాత వెండర్‌కే ప్రయోజనం కలుగుతోందని జూపల్లి ఆరోపించారు. మంత్రి ఆదేశాలను పట్టించుకోలేదనే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో, రిజ్వీ వీఆర్‌ఎస్ తీసుకున్నారు. ఈ వ్యవహారంలో మంత్రి పాలనాపరమైన జోక్యం, అధికారిపై చర్య తీసుకోవాలని పట్టుబట్టడం తీవ్ర చర్చకు దారితీసి వివాదానికి కారణమైంది. రిజ్వీ %ఎ=ూ% తీసుకున్న వివాదంలో, మంత్రి జూపల్లి కృష్ణారావు సీఎస్‌కు లేఖ రాయడం, వీఆర్‌ఎస్‌ను అడ్డుకోవాలని ప్రయత్నించడం వంటి చర్యలు చర్చనీయాంశమయ్యాయి. ఈ పరిణామంపై ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వేధిస్తోందని, మంత్రి



అవినీతి సొమ్ము పంపకాల విషయంలో గొడవ పడుతున్నారని తీవ్ర ఆరోపణలు చేసింది. మంత్రి నేరుగా ఆర్టీఐకి దరఖాస్తు చేయ వచ్చా? జనరల్‌గా ఓ మంత్రి ప్రభుత్వంలోని ఇతర శాఖలపై లేదా సొంత శాఖపై ఆర్టీఐ దరఖాస్తులు వేయడం అనేది జరగదు. ఎందుకు జరగదు అంటే.. మంత్రులు ప్రభుత్వంలో అంతర్భాగం. వారికి తమ శాఖలకు లేదా ఇతర శాఖలకు సంబంధించిన సమాచారాన్ని పొందడానికి ప్రత్యేక ఛానల్ ఉంటుంది. నేరుగా శాఖ కార్యదర్శులను పిలిచి, ఫైళ్లను అడిగి, లేదంటే అధికారిక నోట్ ఫైలింగ్ ద్వారా సమాచారాన్ని పొందవచ్చు. ఓ మంత్రి కామన్ పబ్లిక్‌లాగా ఆర్టీఐని ఆశ్రయించారంటే.. అది ఇంపాజిబుల్ అనే చెప్పాలి. దీన్నిబట్టి.. చూస్తే.. మంత్రి జూపల్లి ప్రభుత్వానికి భారీగా ఆదాయం తెచ్చిపెట్టే.. కీలకమైన శాఖలు నిర్వహిస్తున్నారు. మొన్నటి రిజ్వీ %ఎ=ూ% వివాదాన్ని బీఆర్‌ఎస్ పొలిటికల్ గా వాడుకుంది. మంత్రులపై అవినీతి ఆరోపణలు కూడా చేశారు. ఇలా మళ్లీ జూపల్లిని కార్నర్ చేయాలనే స్కెచ్ బీఆర్‌ఎసే వేసింది అంటున్నారు మంత్రి అనుచరులు. ఏదిఏమైనా మంత్రి జూపల్లి ఇలా.. వరుస వివాదాల్లో ఇరుక్కోవడం అటు పార్టీకి.. ఇటు ప్రభుత్వానికి కొంత ఇబ్బందిగా మారిందని మాత్రం చెప్పవచ్చు. దీనిపై జూపల్లి ఎంతవరకు వెళ్తారనేది తెలియాల్సి ఉంది

# తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి



### ::: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ : "మొంథా" తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని అధికారులను ఆదేశించారు. తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## రైతులకు నష్టం వాటిల్లకుండా తగిన జాగ్రత్తలు



పనిచేయాలని, జిల్లా కలెక్టర్లు ఆయా బృందాలకు తగిన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలన్నారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లకు మరియు క్షేత్రస్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలన్నారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లో లెవల్ బ్రిడ్జీలు, కాజ్వేలపై నుంచి రాకపోకలను పూర్తిగా నిషేధించాలని, పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. తుపాన్ ప్రభావంతో వర్షపు నీరు నిలువ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించే అవకాశం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం, పశునష్టం చోటుచేసుకోకుండా అన్ని శాఖలు జాగ్రత్తలు వహించాలన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని ఆదేశించారు.

### కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి

## అధిక మొత్తంలో కేంద్ర నిధులు

వెల్లడించారు. 851 కోట్ల రూపాయల ఎంపీ నిధులను కరీంనగర్ అభివృద్ధికి కేటాయించామని అన్నారు. ప్రభుత్వాసుపత్రిలో ఆధునిక సౌకర్యాలు కల్పించాలన్న ఉద్దేశంతో హుజురాబాద్ హుస్నాబాద్ జమ్మికుంట సిరిసిల్ల ఆసుపత్రులకు అవసరమైన పరికరాలు ఏర్పాటు చేయిస్తున్నామని, అందుకు తగిన విధంగా సిబ్బందిని వైద్యులను నియమించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు15వేల సైకిళ్లు ఉచితంగా అందజేశామని మరో 5 వేల సైకిల్ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్ తగ్గాయని అన్నారు. పీఎం శ్రీ నిధులను ఇతర కార్యక్రమాలకు మళ్ళిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో టాయిలెట్స్, మౌలిక సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎంపీ నిధుల ద్వారా మంజూరైన పనులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. గన్నేరువరం బ్రిడ్జి, కేంద్రం సేతు బంధన్ పథకం ద్వారా మంజూరు చేసిన కరీంనగర్ ఆర్ఓబి నిర్మాణం తదితర పనులన్నీ వేగవంతం చేయాలని ఆదేశించారు.

## సీన్.. మళ్లీ రిపీట్ అవుతుందా

టీడీపీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు మాగంటి గోపీనాథ్. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, ఎంఐఎం పొత్తులో భాగంగా తిరిగి ఇదే నియోజకవర్గంలో మాగంటి గోపీనాథ్ ఈ రెండు పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా పోటీపడ్డారు. 44.3శాతం ఓట్ షేర్‌తో 68,979 ఓట్లు సాధించి ఎమ్మెల్యేగా రెండోసారి జూబ్లీహిల్స్ నుంచి గెలుపొందారు. ఈ ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్, వామపక్షాల అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన విష్ణువర్ధన్ రెడ్డి 52,975 ఓట్లతో రెండవ స్థానానికి పరిమితం కాగా, స్వతంత్ర అభ్యర్థిగా పోటీపడ్డ నవీన్ కుమార్ 18,817 ఓట్లతో మూడవ స్థానంలో నిలిచారు. ఇలా 2014 ఎన్నికల్లో ఎంఐఎం ,బీఆర్ ఎస్ ఉమ్మడి అభ్యర్థిగా పోటీచేయడంతో ఓట్ షేర్ భారీగా పెరిగింది. 2023 ఎన్నికల్లో మూడోసారి బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి పోటీచేయగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ క్రికెటర్ అజారుద్దీన్ బరిలో నిలిచారు. ఈ ఎన్నికల్లో నవీన్ కుమార్ కాంగ్రెస్ సీటు కోసిన విశ్వప్రయత్నాలు చేసినా, ఫలితం లేకపోవడంతో సైలెంట్ అయ్యారు. ప్రధానంగా బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరీగా సాగిన 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి గెలిచి హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా నిలిచారు బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి గోపీనాథ్. ఇలా గడచిన ఎన్నికల్లో బీఆర్ ఎస్ 43.94శాతం ఓట్ షేర్ సాధించి గెలుపొందితే, 35. 03శాతం ఓటింగ్ శాతం సాధించి రెండోస్థానంలో నిలిచింది. ఇలా 2009 నుండి 2023 ఎన్నికల వరకూ జూబ్లీహిల్స్ లో ఫలితాల సరళిని ఓ సారి పరిశీలిస్తే, ఎంఐఎంతో దోస్తీ కట్టిన, లేదా బలపరిచిన పార్టీ అభ్యర్థి విజయం సాధించడం జరుగుతోంది. ఇలా మాగంటి గోపీనాథ్ ఇక్కడ హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా రికార్డ్ సృష్టించారు. 2014లో ఎఐఎం అభ్యర్థిగా నిలబడ్డ నవీన్ కుమార్ యాదవ్ సైతం దాదాపు గెలుపుకు చేరువలోకి వెళ్లిన పరిస్థితి. ఇలా ఎంఐఎం ప్రాబల్యం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో స్పష్టంగా కనిపిస్తోంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణం తరువాత తాజాగా జూబ్లీహిల్స్ లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ కు ఎంఐఎం మద్దతు తెలుపుతోంది. బీఆర్ ఎస్ ఈ ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకి దిగింది. బీజేపి సైతం సింగిల్ గా గెలుపు అదృష్టం పరీక్షించుకోబోతోంది. అండ దండిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ గెలుపొందితే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో హిస్టరీ మళ్లీ రిపీట్ అయినట్లే. అలా కాకుండా బీఆర్ ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయం సాధించినా, లేక బీజేపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గెలుపొందినా, వీరిద్దరిలో ఎవరు గెలిచినా, ఇక్కడ ఎంఐఎం హవాకు బ్రేక్ పడినట్లేనంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇదిలా ఉంటే ప్రధాన పార్టీలు సైతం ఈ ఉపఎన్నికల్లో ఓటర్ల పల్స్ అందక అయోమయంలో ఉన్నాయట, పైకి మాదే విజయం అనే ధీమాతో ఉన్నా లోలోపల మాత్రం నరాలు తెగే టెన్షన్ వెంటాడుతోందట

### హైకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ సుభేందు సామంత బాధ్యతలు స్వీకరణ

చల్లా ధనంజయ, హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.చిదంబరం,ఎపి బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఎన్.ద్వారకానాథ్ రెడ్డి అదనపు అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్, డిప్యూటీ సొలిసిటర్ జనరల్ పొన్నారావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి,పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్,బార్ కౌన్సిల్ సభ్యులు మరియు హైకోర్టు ఉద్యోగులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## నా వెనుక ఎవరు లేరు

రాజీనామా యాక్సెప్ట్ చేయమని కోరుతున్నా. తెలంగాణ జాగృతి ఉద్యమ సంస్థ. గతంలో అనేక ఉద్యమాలు చేశాం. తెలంగాణ ఉద్యమంలో మాకంటూ ఓ పేజీనే క్రియేట్ చేసుకున్నామని గర్వంగా చెప్పగలననని అన్నారు. సాధించుకున్న తెలంగాణలోను మా వంతు పాత్ర పోషించాం. తెలంగాణ వచ్చిన తర్వాత స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు పెట్టి ఎంతో మంది యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేశాం. ఎంపీగా, ఎమ్మెల్సీ గాను నా దృష్టికి వచ్చిన ఎన్నో సమస్యలను పరిష్కరించాను. ఐతే మనం భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించాం. సామాజిక తెలంగాణ విషయంలో ఇంకా ఒక్క అడుగు వెనుకే ఉన్నాం. నిన్న జడ్చర్ల లోని ప్రభుత్వ హాస్పిటల్ లో వైద్యం అందక ఒక యువ రైతు చనిపోయాడు. ఎంతో ఆశతో, ఆకాంక్షలతో తెచ్చుకున్న తెలంగాణలో వైద్యం అందించలేని స్థితి వచ్చింది. డబ్బు లేని వారు వైద్యం అందక ప్రాణాలు కోల్పోయే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు.





# మున్నూరు కాపుల ఐక్యత జూబ్లీహిల్స్ ఫలితాన్ని నిర్ణయిస్తుంది

## ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పొన్నాల లక్ష్మయ్య పాల్గొన్న భారీ మున్నూరు కాపు సమ్మేళనం**

**తెలంగాణ భవన్‌లో అద్భుత ఉత్సాహం**





హైదరాబాద్ (వాయిస్ టుడే) అక్టోబర్ 29 : హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ మంగళవారం రాజకీయ ఉత్సాహంతో కిక్కిరిసిపోయింది. మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జూబ్లీహిల్స్ నుండి వందలాది మంది మున్నూరు కాపులు తరలివచ్చి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు, మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పొన్నాల లక్ష్మయ్య, బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇకపోతే మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ పూర్తి మద్దతు ప్రకటిస్తూ, తమ రాష్ట్ర కార్యవర్గం మొత్తం స్థాయిలో ఈ సమ్మేళనం విజయవంతం అయ్యేందుకు కృషి చేసింది.

### "మున్నూరు కాపులు రేవంత్ పాలనలో తీవ్ర అన్యాయం ఎదుర్కొంటున్నారు" : ఎంపీ రవిచంద్ర

సమ్మేళనంలో మాట్లాడిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి పాలనలో మున్నూరు కాపులు తీవ్ర అన్యాయానికి, అణచివేతకు గురవుతున్నారు," అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ గత ఎన్నికల నుంచే బీసీలకు, ముఖ్యంగా మున్నూరు కాపులకు ద్రోహం చేసిందన్నారు.

"19 మంది బీసీలకు మాత్రమే టికెట్లు ఇచ్చి, అందులో మున్నూరు కాపులు ముగ్గురే ఆది శ్రీనివాస్, ఆదామ్ సంతోష్‌కుమార్, శ్రీనివాస్. వారిలో గెలిచింది ఒక్క ఆది శ్రీనివాస్ మాత్రమే, అతనికి మంత్రి పదవి ఇవ్వకుండా విప్‌గా కట్టిపెట్టారు. ఇది ఎంత అవమానకరమో చూడండి," అని అన్నారు.

"కేసీఆర్ పాలనలోనే మున్నూరు కాపులకు గౌరవం లభించింది" ఎంపీ రవిచంద్ర కొనసాగిస్తూ.. "కేసీఆర్ పాలనలోనే మున్నూరు కాపులకు సముచిత గౌరవం దక్కింది. జోగు రామన్న, గంగుల కమలాకర్‌లను మంత్రివర్గంలోకి తీసుకుని గౌరవించారు. బొంతు రాంమోహన్, విజయలక్ష్మీలను హైదరాబాద్ మేయర్లుగా నియమించారు," అని గుర్తుచేశారు.

అదేవిధంగా, "బీసీ విద్యార్థుల కోసం 300కి పైగా గురుకులాలు, విదేశీ విద్యకు 20 లక్షల వరకు ఆర్థిక సహాయం, మున్నూరు కాపుల ఆత్మగౌరవ భవనానికి 5 ఎకరాలు, 5 కోట్లు కేటాయించడం ఇవన్నీ కేసీఆర్ చూపిన మానవతా దృష్టి ఫలితాలు" అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.

### "కాంగ్రెస్ వాగ్దానాలు గాలిలో కలిశాయి"

రేవంత్ రెడ్డి బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తానని చెప్పి మోసం చేశారని, మున్నూరు కాపు కార్పొరేషన్ పేరుతో నోటిఫికేషన్ ఇచ్చి ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని ఆయన విమర్శించారు.

"నామినేటెడ్ పోస్టుల్లోనూ బీసీలకు, మున్నూరు కాపులకు అన్యాయం జరుగుతోంది. ఇలాంటి పాలనకు తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం వచ్చింది," అని రవిచంద్ర అన్నారు.

"బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు ఏకపక్ష మద్దతు ఇవ్వాలి"

ఎంపీ రవిచంద్ర పిలుపునిస్తూ.. "ఈ ఎన్నికల్లో మనమందరం మరింత సంఘటితమై బీఆర్ఎస్ అభ్యర్థి సునీతకు ఏకపక్షంగా ఓట్లు వేసి కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడిద్దాం," అని అన్నారు. ఈ సందర్భంగా "జై మున్నూరు కాపు జై జై మున్నూరు కాపు", "వర్ధిల్లాలి మున్నూరు కాపుల ఐక్యత", "జిందాబాద్ బీఆర్ఎస్ గెలిపిద్దాం సునీతమ్మను" అంటూ భారీ నినాదాలు గర్జించాయి.

### కేటీఆర్ విరుచుకుపడ్డారు..

"రెండు సంవత్సరాలుగా రాష్ట్రంలో 'అహనా పెళ్లంట' సినిమా నడుస్తోంది" సమ్మేళనంలో మాట్లాడుతూ కేటీఆర్.. "రెండు సంవత్సరాలుగా తెలంగాణలో 'అహనా పెళ్లంట' సినిమా నడుస్తోంది.

కోడిని చూపించి చికెన్ బిర్యానీ ఇచ్చినట్టే ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేశారు," అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

రేవంత్ రెడ్డి యూసఫ్‌గూడలో జరిగిన సభను ప్రస్తావిస్తూ.. "మనం సన్మానం మనమే చేసుకోవడం, తానే వచ్చి 'నేను చెప్పిన మాట నిలబెట్టుకోను' అని చెప్పడం, అదే కాంగ్రెస్ నాయకత్వం స్థాయి," అని కేటీఆర్ ఎద్దేవా చేశారు.

ఆయన కొనసాగిస్తూ.. ధాన్యం కొనుగోలు, బోనస్, పెట్టుబడి సాయం, ఎరువుల కొరత, ఉద్యోగాలు, మహిళా పథకాలు అన్నీ విఫలమయ్యాయని ప్రతిపక్షం వైఫల్యాలపై చురుకైన వ్యాఖ్యలు చేశారు. "ఇందిరమ్మ రాజ్యం అంటున్నారు, కానీ పేదల ఇళ్లు కూలగొట్టి, రేవంత్ ఇల్లు మాత్రం కాపాడుతున్నారు. ఈ పాలనకు బుద్ధి చెప్పాలంటే జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి," అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

### ప్రముఖుల హాజరు

ఈ భారీ సమావేశానికి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మున్నూరు కాపు సంఘం నాయకులు చల్లా హరిశంకర్, దిండిగల రాజేందర్, దావా వసంత, వాసాల వెంకటేష్, పుస్తె శ్రీకాంత్, మామిడాల రాజు, ఇసంపల్లి వెంకన్న, గుండ్లపల్లి శేషగిరిరావు, ఆర్వీ మహేందర్, పర్వతం సతీష్, జెన్నాయికోడె జగన్మోహన్, గంధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు ఐక్యతతో ఉత్సాహంగా సాగిన ఈ సమావేశం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు ముందుగా బీఆర్ఎస్ శిబిరంలో భారీ శక్తి ప్రదర్శనగా నిలిచింది. పార్టీ వర్గ సమీకరణంలో మున్నూరు కాపుల పాత్ర ఎంత ప్రభావవంతమో ఈ సమ్మేళనం మరొకసారి నిరూపించింది.







## గంగుల కమలాకర్, వద్దిరాజు రవిచంద్ర నేతృత్వంలో సీఈఓకి వినతిపత్రం

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి గంగుల కమలాకర్,ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిలు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సీ.సుదర్శన్ రెడ్డిని బుధవారం సాయంత్రం కలిసి వినతిపత్రం అందజేశారు.జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరుగుతున్న ఉప ఎన్నిక సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీయమావళి ఏ మాత్రం ఖాతరు చేయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని,హామీలు గుమ్మరించి సినిమా వాళ్ల,అమాయకుల ఓట్లు దండుకునేందుకు కుయుక్తులు పన్నుతున్నారని వినతిపత్రం ద్వారా ప్రధానాధికారికి తెలిపారు.అధికార కాంగ్రెస్,ఆ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ నియమ, నిబంధనలను అతిక్రమించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు.



## బాచుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి లో ఆగం పండు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిధిగా పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి భూపతిరెడ్డి కలిసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూసక గిరి, కాసాని మహేష్ ముదిరాజ్, కేశం నరేష్, రాపోలు బాలు, నవీన్, రాజేష్, మహమ్మద్ షకీల్, నందిగామ మహేష్ పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 29(వాయిస్ టుడే) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఓబీసీ రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ భరత్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ సెక్రటరీ చిరంజీవి, నఎంసీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు మహేష్, పంగా శ్రీనివాసరావు, సత్య ప్రసాద్ పాల్గొన్నారు.




## ఓయూ హెచ్సిడిసిలో మూడు రోజుల ఉచిత శిక్షణ

**విద్యార్థులు అవకాశాన్ని ఉపయోగించుకోవాలి**

**హెచ్సిడిసి డైరెక్టర్ విజయ చరణ్.....**

హైదరాబాద్: అక్టోబర్ 29:(వాయిస్ టూ డే): ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో టిప్స్ అండ్ ట్రిక్స్ టు మాస్టర్ ఐఇఎల్టిఎస్ అనే అంశం పై మూడు రోజుల ఉచిత శిక్షణా కార్యక్రమం బుధవారం సిఎఫ్ఆర్డీ, హెచ్సిడిసి కార్యాలయంలోని ఈ-క్లాస్‌రూమ్లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హెచ్సిడిసి డైరెక్టర్ విజయ చరణ్, కోఆర్డినేటర్ సూర్యవల్లి లు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థుల ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా ఐఇఎల్టిఎస్ పరీక్షలో విజయవంతమవ్వడానికి అవసరమైన చిట్కాలు, వ్యూహాలను అందించడం, విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇది తప్పనిసరి అర్హత పరీక్షగా ఉంటుందని డైరెక్టర్ ప్రొఫెసర్ జి విజయ చరణ్ తెలిపారు. ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్టింగ్ సిస్టమ్ (ఐఇఎల్టిఎస్) అనేది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ఇంగ్లీష్ నైపుణ్య పరీక్ష అని, ఇది లిజనింగ్, రీడింగ్, రైటింగ్, స్పీకింగ్ అనే నాలుగు ప్రధాన భాషా నైపుణ్యాలను అంచనా వేస్తుందని తెలిపారు. ఈ శిక్షణను విద్యార్థులు గంభీరంగా తీసుకోవాలని, మంచి స్కోరు సాధించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాలలో ప్రవేశ అవకాశాలను పొందవచ్చని సూచించారు. కోఆర్డినేటర్ సూర్యవల్లి మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇంగ్లీష్ భాషలో నైపుణ్యం సాధించడం వలన ఉన్నత విద్య మాత్రమే కాకుండా వృత్తి పరంగా, విదేశీ అవకాశాల దారులు తెరుచుకుంటాయని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌పై ఎంపీ వద్దిరాజు తీవ్ర విమర్శలు

**"ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు**

**జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయం"**




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఘాటుగా విరుచుకుపడ్డారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని, ప్రజలు ఇప్పుడు రేవంత్ పాలనపై నమ్మకం కోల్పోయారని ఆయన అన్నారు.

తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "ప్రజా సమస్యలు పక్కనపెట్టి, రాజకీయ ప్రదర్శనలతో సమయం వృథా చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సినీ ప్రముఖులను భయభ్రాంతులకు గురి చేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు హాలీవుడ్ పరిశ్రమను హైదరాబాద్‌కు తెస్తానని గొప్పలు చెబుతున్నారు ు ఇది ప్రజలతో చేసే మరో మోసం" అని తీవ్రంగా విమర్శించారు.

### సినీ కార్మికుల సభపై ప్రశ్నలు

రాష్ట్ర ప్రభుత్వ స్థలంలో సినీ కార్మికులతో ముఖ్యమంత్రి సభ నిర్వహించడం ఎన్నికల నియమాలకు విరుద్ధమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. "ఇది ఎన్నికల నియమావళి ఉల్లంఘన. అధికార దుర్వినియోగానికి ఇది స్పష్టమైన ఉదాహరణ," అని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రులు గంగుల కమలాకర్, పొన్నాల లక్ష్మయ్య, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### హైదరాబాద్ సినీ రంగం – కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి

తెలుగు సినీ పరిశ్రమను అభివృద్ధి చేసిన వ్యక్తి కేసీఆర్ అని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. "తెలుగు పరిశ్రమకు అనుభవజ్ఞులు, ప్రతిభావంతులు ఉన్నారు. హాలీవుడ్‌ను ఇక్కడికి తీసుకురావడం అనవసరం. కల్వకుంట్ల చంద్రశేఖరరావు హయాంలోనే తెలుగు సినీ పరిశ్రమ ప్రపంచస్థాయిలో గుర్తింపు పొందింది," అని ఆయన వివరించారు.

### జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ ఆధిపత్యం స్పష్టమని ధీమా

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అధికార పార్టీ ఎన్ని కుట్రలు పన్నినా, ప్రజలు బీఆర్ఎస్ వైపు తిరుగుతారని రవిచంద్ర ధీమాగా చెప్పారు. "మాగంటి సునీత ఘన విజయం సాధిస్తారు. వచ్చే ఎన్నికల తర్వాత కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అవుతారు," అని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.



## ప్రపంచంతో పోటీ పడి దేశ యువత ఎన్నో ఆవిష్కరణలు: గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ

హైద్రాబాద్ (వాయిస్ టుడే):ఆధునికత సాంకేతికతలను అందిపుచ్చుకుంటూ విద్యలో మార్పులు రావాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పిలుపునిచ్చారు. దీంతో పాటు మన దేశ సంస్కృతీ ని మరువకూడదన్నారు. హైదరాబాద్ కౌన్సిల్ ఫర్ ది ఇండియన్ స్కూల్ సర్టిఫికెట్ ఎక్సమినేషన్స్ సి.ఐ. ఎస్.సి.ఈ లోజరిగిన 54 వ పాఠశాలల విద్య బోర్డుల మండలుల సమావేశాన్ని గవర్నర్ ప్రారంభించారు.3 రోజులపాటు జరగనున్న. ఈ సమావేశంలో వివిధ దేశాల పాఠశాలల ప్రతినిధులు కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం ప్రతినిధులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ చదువు పట్ల విద్యార్థి దశ నుంచి ఆసక్తి పెరిగేలా పాఠ్య అంశాలు ఉండాలన్నారు.ప్రపంచం తో పోటీ పడి దేశ యువత ఎన్నో ఆవిష్కరణలు చేస్తుందన్నారు.మొదటి దశ లోనే విద్యార్థులకు బోధించాల్సిన నాగరికత సంస్కృతి పట్ల వారికి స్పష్టమైన అవగాహన ఉండేలా చూడాలన్నారు. సబ్జెక్టు ల ను రూపొందించేటప్పుడే దీనిని దృష్టిలో ఉంచుకోవాలని గవర్నర్ సూచించారు.భిన్న సంస్కృతుల దేశం భారత్ అని అయిన ఇక్కడ బేధాలు ఉండవన్నారు. మన విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో మంచి అవకాశాలను అందిపుచ్చుకుంటున్నారని చెప్పారు.




## తెలంగాణ సగర సంఘం ప్రతిభ పురస్కారాలు - 2025

కులాల వారీగా కాకుండా బీసీలుగా అందరూ కలిసి ఉండి ఉద్యమం చేసినప్పుడే రిజర్వేషన్లు సాధించుకున్న వాళ్ళం అవుతామని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ లు పిలుపునిచ్చారు. బుధవారం రవీంద్రభారతి లో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో జరిగిన విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో రిజర్వేషన్ల శాతంలో ఎంతో తేడా ఉందని, తెలంగాణలో ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు జెండాలను, పార్టీలను పక్కకు పెట్టి ఒకే ఎజెండాతో ముందుకు సాగవలసిన అవసరం ఉందన్నారు.

## మాచవరంతోనే సంఘాభివృద్ధి

**మద్దతు తెలిపిన జిల్లాలు, డివిజన్ల బాధ్యులు**

**సంపూర్ణ మద్దతు ప్రకటించిన ధార్మిక చాత్తాద శ్రీవైష్ణవ సమైఖ్య వేదిక, శ్రీ వెంకటేశ్వర కల్యాణ వేదిక**



నాచారం (వాయిస్ టుడే):చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షుడిగా మాచవరం వెంకటేశ్వర్లను ఏకగ్రీవంగా గెలిపించుకుందామనీ సంఘ సభ్యులు సంఘం పెద్దలు పిలుపునిచ్చారు. సంఘం కోసం వ్యక్తులు లేరని, వ్యక్తుల ప్రయోజనాల కోసం సంఘాలు లేవని, సంఘాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని సంఘ శ్రేయేభిలాషులు, సంఘ పెద్దలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. హైదరాబాదులో మాజీ ట్రస్ట్ ఛైర్మన్ మాచవరం వెంకటేశ్వర్లు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో అనేక మంది సంఘ శ్రేయోభిలాషులు పాల్గొని వారి సలహాలు, సూచనలు చేశారు. చాత్తాద శ్రీవైష్ణవ సంఘం అధ్యక్షుడిగా మాచవరం వెంకటేశ్వర్లు బరిలోకి రావడం అభినందనీయమని కొనియాడారు. ముఖ్య అతిధులుగా హాజరైన కురువద్దులు, 50 ఏళ్లుగా సంఘంలో కొనసాగుతున్న మాజీ హోకా, తెలంగాణ మెడికల్ బోర్డు చైర్మన్ పర్యాద కృష్ణమూర్తి, ప్రముఖ వైద్యులు డాక్టర్ శ్రీధర్, సంఘం మాజీ అధ్యక్షులు, రామానుజా ఫిలసాఫికల్ ట్రస్ట్ ఛైర్మన్ బెల్లంకొండ పద్మావతి, మాజీ అధ్యక్షులు కర్పూరం గోపీధర్, మాజీ ఆల్ ఇండియా సెక్రటరీ జనరల్ నరేందర్, రాజేందర్ తో పాటు వివిధ జిల్లాల ప్రతినిధులు ఈ ఆత్మీయ సమ్మేళంలో పాల్గొని మాచవరానికి మద్దతు తెలిపారు. ఏకగ్రీవంగా మాచవరాన్ని ఎన్నుకోవాలన్నారు.

## జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ గెలుపు ఖాయ

**ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందముల్ల పరమేశ్వర్ రెడ్డి**

**మంత్రి పొంగులేటి సమక్షంలో 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు చేరిక**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి ):– జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఎవరెన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్ లో గెలుపు కాంగ్రెస్ దే అన్నారు.బుధవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెహ్మత్ నగర్ డివిజన్, కార్మిక బస్తీలలో నవీన్ యాదవ్ గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా 200లకు పైగా గంగపుత్ర కుటుంబాలు బి.ఆర్.ఎస్ నుండి కాంగ్రెస్ లో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో చేరారు. కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి,వజ్రేష్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుంచి జనగామలో శాతవాహన ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నిలుపుదల

**:- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషి తో నేటి భువనగిరి నుంచి శాతవాహన శాతవాహన ఎక్స్ప్రెస్ జనగామలో నిలుపుదల.. భువనగిరి ఎంపీ చామల**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో...( వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి గత నెలలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ వాత్సవ కి చేసిన విజ్ఞప్తి మేరకు, దక్షిణ మధ్య రైల్వే ( సౌత్ సెంట్రల్ రైల్వే ) విజయవాడ %–% సికింద్రాబాద్ శాతవాహన ఎక్స్‌ప్రెస్ ( ట్రైన్ నెంబర్. 12713/12714) రైలుకు జనగాం రైల్వే స్టేషన్‌లో అదనపు స్టాపేజ్ మంజూరు చేసినట్లు ప్రకటించింది. ఈ సదుపాయం ప్రయోగాత్మకంగా 2025 అక్టోబర్ 30వ తేదీ నుండి అమల్లోకి రానుంది.

జనగాం జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడి ప్రజలు, విద్యార్థులు,ఉద్యోగులు, వ్యాపారవేత్తలు తరచూ హైదరాబాద్, విజయవాడలకు ప్రయాణిస్తుంటారని,శాతవాహన ఎక్స్‌ప్రెస్‌కు జనగాం స్టేషన్‌లో స్టాపేజ్ కల్పించడం వలన ప్రజలకు ప్రయాణ సౌలభ్యం పెరుగుతుందని, ప్రాంతీయ కనెక్టివిటీ మెరుగుపడుతుందన్నారు. ఈ ప్రజా విజ్ఞప్తిని గౌరవించి తక్షణం స్పందించిన దక్షిణ మధ్య రైల్వే యాజమాన్యానికి


CHAMALA KIRAN KUMAR REDDY
MEMBER OF PARLIAMENT
(LOK SABHA)
MEMBER - HOUSING AND URBAN AFFAIRS
MEMBER - CONSULTATIVE COMMITTEE FOR
MINISTRY OF TEXTILE

Lr.No.1656/MP-BNG-14/2025,DATED:-29-09-2025

To
The General Manager,
South Central Railway,
Secunderabad, Hyderabad,
Telangana.

Subject: Request for Stoppage of Train Nos. 12713/12714 Shatavahana Express at Jangaon railway station– Reg.

Respected Sir,

I bring to your kind notice the genuine request of the passengers and public representatives of Jangaon railway station District regarding the stoppage of Train Nos. 12713/12714 Shatavahana Express (Vijayawada – Secunderabad) at Jangaon Railway Station.
Jangaon railway station is a rapidly developing district headquarters with a large number of daily commuters including employees, students, and business people who frequently travel to Hyderabad and Vijayawada. Providing a stoppage at Jangaon railway station will immensely benefit the local population and improve connectivity, without causing significant delay in the train's schedule.
In view of the above, I earnestly request you to kindly consider and approve the stoppage of the Shatavahana Express at Jangaon Railway Station at the earliest.

Thanking you in anticipation.

Yours Sincerely
(CHAMALA KIRAN KUMAR REDDY)

హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. అలాగే, ఆయన ఈ నిర్ణయం జనగాం పరిసర ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెరుకు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలి

## డి రవీంద్రన్, టి సాగర్



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): చెరుకు రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని,

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలనీ చెరుకు రైతుల సంఘం అఖిలభారత అధ్యక్షులు డి రవీంద్రన్, తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు బాగ్లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు.కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల మూలంగా చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవటం, వర్షాభావ పరిస్థితులు, కోతుల సమస్యతో సాగు ఖర్చులు పెరిగి, కూలీల కొరత నేపథ్యంలో చెరకు సాగు తగ్గిందన్నారు. గతంలో చెరుకు టన్ను కి 8.5 పంచదార రికవరీ పై ధర % నిర్ణయించగా మొదట 9.5 %కు నేడు 10.5% రికవరీ బేస్ పై ధర నిర్ణయం మూలంగా రైతులకు 8.5% పైన ఉన్న రికవరీ కి అదనంగా డబ్బులు చక్కర పరిశ్రమ చెల్లించాల్సి ఉండగా 10.5 కు పెంచడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో, తెగుళ్ళు వైరస్ లు కారణంగా రికవరీ తగ్గి రైతులు వచ్చే డబ్బు లో కోత పడిందనీ, దేశవ్యాప్తంగా చెరకు దిగుబడులు తగ్గాయనీ చెప్పారు. దేశీయ అవసరాలు 29 మిలియన్ టన్నులు పంచదార ఉంటే ఈ సీజన్లో 27 మిలియన్ టన్నులు దిగుబడి వస్తుందనీ అంచనా ఉందన్నారు. ప్రపంచం లో చెరకు సాగు లో, పంచాదర ఉత్పత్తి లో భారతదేశం రెండవ స్థానంలో ఉండి మన దేశ అవసరాలకు విదేశీ దిగుమతులు పై ఆధారపడే పరిస్థితి నెలకొందన్నారు. తెలంగాణ రాష్టం లో 12 చెక్కెర పరిశ్రమలు ఉండగా కేవలం 7 మాత్రం ఈ సీజన్లో క్రషింగ్ కి అవకాశం ఉంది, ఇవి గతం లో 3,4 లక్షల టన్నుల సామర్థ్యం తో పని చేస్తే నేడు ,25 నుంచి 50 వేల టన్నుల అవకాశం ఉంది సాగు విస్తీర్ణం తగ్గుదల వలన వీటి భవిష్యత్తు కూడా ప్రమాదం లో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిజాం షుగర్ పరిశ్రమలు పునరుద్ధరణ ప్రయాత్నాలు జరిగినా ఆశించిన స్థాయిలో సాగు లేదన్నారు. చెరుకు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ...రాష్ట్ర, దేశ అవసరాలకు అనుగుణంగా చెరుకు సాగు ఆశించిన స్థాయిలో ఉండాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనుకూలమైన చర్యలు తీసుకోవాలి. చెరకు టన్ను ధర రూ 5000 నిర్ణయం చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చెరకు టన్ను కు రూ 1000 బోనస్ చెల్లించాలనీ, అధిక దిగుబడులు వచ్చే విత్తనాలు రైతులకు అందించాలనీ కోరారు. యాంత్రీకరణ ప్రోత్సాహం కు పూర్తి సబ్సిడీ ఇవ్వాలనీ, డ్రిప్ ఇరిగేషన్ కు బిందు సేద్యం కు పూర్తి సబ్సిడీ ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ అరిబండి ప్రసాదరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకట్రాములు, చెరుకు రైతు సంఘం రాష్ట్ర నాయకులు రచ్చ నర్సింహ్మా రావు, తోటకూర రాజు, ఎనమద్ది రామకృష్ణ నెల్లూరు నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, ఎనమద్ది లెనిన్ సంగన్న తదితరులు పాల్గొన్నారు.



## మహిళా హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చట్టం చేయాలి

### ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి....

సికింద్రాబాద్, అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): మహిళల హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం చట్టం చేయాలని ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పీకే శ్రీమతి డిమాండ్ చేశారు. అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) 14 వ జాతీయ మహాసభలు 2026 జనవరి 25 నుండి 28 తేదీలలో హైదరాబాదులో జరుగనున్న సందర్భంగా బుధవారం బాగ్లింగంపల్లి లోనీ ఐద్వా కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీకే శ్రీమతి మాట్లాడారు. మహాసభలో చర్చించబోయే అంశాలు వెల్లడించారు. మహిళల పై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయనీ, ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఈ దాడుల సంఖ్య ఎక్కువ ఉంటుందనీ వెల్లడించారు. ఇటీవల అసిఫాబాద్ జిల్లాలో నిండు గర్భిణిని కులాంతర వివాహం చేసుకున్నదని తక్కువ కులమని భర్తలేని సమయంలో మామ కత్తితో కడుపుపై గొంతుపై కోసి హత్య చేసిన ఘటన చాలా అమానవీయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కలిగి మత సామరస్యానికి బాటలు వేసిన తెలంగాణ రాష్ట్రంలో పరువు హత్యలు పెరిగాయన్నారు. సూర్యపేట, నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాలలో ఎటువంటి ఘటనలు నిత్యం జరుగుతున్నా ప్రభుత్వం ఎందుకు స్పందించి చట్టం చేయలేదని ప్రశ్నించారు. మద్యం, భ్రూణ హత్యలు, మైక్రోఫైనాన్స్ మొదలగు అనేక అంశాలు మహాసభలు చర్చించబోతున్నామని ఈ మహాసభలని హైదరాబాద్ ప్రజానీకం జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ఐద్వా జాతీయ కోశాధికారి ఎస్. పుణ్యవతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్. అరుణ జ్యోతి, సహాయ కార్యదర్శి కే ఎన్ ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కార్యాచరణపై బీసీ కుల, బిసి ఉద్యోగ సంఘాల సమావేశం

సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): 42 శాతం బీసీ రిజర్వేషన్లపై జరిగే పరిణామాలు, ప్రతి జిల్లాలో బీసీ జాక్ ఏర్పాటు, ప్రతి కుల సంఘానికి ప్రాతనిత్యం కల్పించి ఉద్యమంలో భాగస్వాములు చేయడం వంటి అంశాలు భవిష్యత్తు కార్యాచరణ పై తెలంగాణ రాష్ట్ర బీసీ జాక్ ఆధ్వర్యంలో 25 బీసీ సంఘాలు,130 బీసీ కుల సంఘాలు, బీసీ ఉద్యోగ సంఘాల తో గురువారం సమావేశం జరగనుందని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఒక ఒక ప్రకటన లు తెలిపారు. ఈ సమావేశం లకిడికపూల్ లోనీ హొటల్ అశోకాలో జరగనుందని, ఈ సమావేశంలో జరగబోవు పరిణామాలపై ఉద్యోగ సంఘాల కార్యాచరణ ల పై చర్చ, నిర్ణయం రూపొందిస్తామన్నారు.

**42 శాతం చట్టపరంగానే ఇవ్వాలి....**

స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% చట్టపరంగా ఇవ్వాలని కమిటీ డిమాండ్ చేసింది. పార్టీ పరంగా ఎట్టి పరిస్థితులలో అంగీకరించబోమని అన్నారు. జీవో బలంగా ఉంది చట్టపరంగా, రాజ్యాంగపరంగా, న్యాయపరంగా బలంగా ఉందనీ, కేసు హైకోర్టు సుప్రీంకోర్టులో గెలుస్తుందన్నారు.

## వ్యంగ రచనలో సతీష్ చందర్ కు గొప్ప స్థానం ఉంది

### సన్నిధానం నర్సింహా శర్మ...



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): వ్యంగం రచనలు రాయడం లో ప్రముఖ రచయిత జర్నలిస్టు సతీష్ చందర్ కు ఈ తరం లో గొప్ప స్థానం ఉందనీ సన్నిధానం నర్సింహా శర్మ చెప్పారు. ఈ మేరకు బుధవారం బాగ్లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో సుప్రసిద్ధ రచయిత ఓల్గా చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరిగింది. ఈ సభకు సన్నిధానం నర్సింహా శర్మ అధ్యక్షుత వహించి మాట్లాడారు. సతీష్ చందర్ రచనలో ఇదోక గొప్ప రచన అని, ఆయన హాస్యం రాస్తారు కానీ ఎక్కడ హాస్యం అని చెప్పరు అని చెప్పారు. ముఖ్య అతిధి ఓల్గా మాట్లాడుతూ ఇకనుండి ఆడపిల్లకు కోట రావడం వలన మహిళలు ఏవిధంగా ముందుకు వెళ్తారో అన్నది సతీష్ చందర్ చాలా చక్కగా వ్యంగంగా వివరణ ఇచ్చారన్నారు. మృణలిని మాట్లాడుతూ వ్యంగం రాయడం అనేది చాలా కష్టమైనదనీ, కానీ రచయిత సతీష్ చందర్ ఒళ్ళంతా వ్యంగమే ఉంటుంది అని చెప్పరు. పుస్తకం లో ఉన్నట్లు ముప్పై మూడు కోట గురించి ఆయన రాసిన వ్యంగం అద్భుతం అని కొనియాడారు.

పుస్తకం పరిచయం చేసిన ఎం స్రవంతూ మాట్లాడుతూ.. పుస్తక రచనలో కానీ వ్యంగం రాయడం లో రచయిత ను మించిన రచయిత ఈ కాలం లో లేరు అని అన్నారు. రచయిత సతీష్ చందర్ మాట్లాడుతూ ఆడవాళ్ళకి ముప్పై మూడు శాత%శీ% కోట వస్తే ఆడవాళ్లు ఏవిధంగా అమలు చేస్తారు, ఎవరూ ఎవర్గం వాళ్ళు ఉపయోగించుకుంటారు అన్నది ఈ బుక్ లో ఉంటుంది అని తెలిపారు. ఆడవాళ్ళ పైన జరిగే దాడులు, పరువు హత్యలు తాగుతాయి అని ఆశిస్తున్నాను అని రచయిత తెలిపారు.

## మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిను మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి



కూకట్‌పల్లి, అక్టోబర్ 29(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి నాగిరెడ్డి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. కూకట్ పల్లి నియోజకవర్గం బీఎన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఎ.నర్సిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### భువనగిరి యాదాద్రి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ అశోక్

### భువనగిరి యాదాద్రి జిల్లా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శిగా కొండ అశోక్ ఎన్నిక.



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో... వాయిస్ టుడే ప్రతినిధి):- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 4వ మహాసభలు చౌటుప్పల్ పట్టణంలో నిన్న జరగగా భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కొండ అశోక్ ను జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన పాండాల మైసయ్య , మచ్చ భాస్కర్,రాంపల్లి సోములు , మట్ట బాలరాజు,రంగ కొండల్,గడ్డమీది సోములు లను జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేశారని కొండా అశోక్ ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కొండ అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. బ్రతుకుతెరువు కోసం ప్రమాదకరమైనప్పటికీ గీత కార్మికులు తాటి చెట్లు ఎక్కుతున్నారని చెట్లను ఎక్కేటప్పుడు ప్రమాదం జరిగి అనేక కుటుంబాలు తమ ఇంటి పెద్దదిక్కునే కోల్పోతున్నారని దీనితో ఆ కుటుంబమే ఆగమైపోతుందిన ఆవేదన వెలిబుచ్చారు. శాశ్వత వికలాంగులైతే కుటుంబం మొత్తం నరకయాతన అనుభవిస్తున్నారని, ప్రభుత్వము వీరికి ఇస్తామన్న ఎక్స్‌గ్రేషియా ఏండ్ల తరబడి పెండింగ్ లో పెట్టడం వల్ల ఇబ్బందులుఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా పెండింగ్ ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వానికి సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ప్రభుత్వం ఇస్తున్న కాటమయ్య రక్షణ కవచాలు అందరికీ అందించాలని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ 4 వేలకు, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలకు పెంచి ఇవ్వాలని, నీరా,తాటి,ఈత ఉత్పత్తులకు నిధులు కేటాయించి యువతీ యువకులకు ఉపాధి కల్పించాలని, నందనం గ్రామంలో నిర్మించిన నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించాలని, గ్రామాలలో ప్రభుత్వ భూములలో తాటి, ఈత చెట్లను నాటి గీత కార్మికులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీటి సాధన కోసం రానున్న కాలంలో సంఘము ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని వారు తెలిపారు.



## యాదగిరిగుట్టలో కొనసాగుతున్న కార్తీక మాసం పూజలు

### మహిళా భక్తులకు వాయనం అందజేసిన అర్చకులు

హైద్రాబాద్ (వాయిస్ టుడే): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో గత కొంతకాలంగా కార్తీక మాసం పూజలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం ప్రధాన ఆలయం ముఖ మండపంలో జరిగిన పూజల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజ అనంతరం మహిళా భక్తులకు ఆలయ పండితులు వాయునంగా తాంబూలం లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి

### – సీపిఐ తార్నాక కార్యదర్శి సయ్యద్ గౌస్



నాచారం (వాయిస్ టుడే): మొంథా తుఫానుతో నగరంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ తార్నాక డివిజన్ సీపిఐ కార్యదర్శి సయ్యద్ గౌస్ అలీ అన్నారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తార్నాక డివిజన్లోని లోతట్టు ప్రాంతాల వారు, ఓపెన్ నాలా పరివాహక ప్రాంతాల ప్రజలకు పలు సూచనలు, జాగ్రత్తలు చెప్పారు. శిధిలావస్థకు చేరిన పురాతన ఇండ్లలో ఉండరాదన్నారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలనీ ప్రజలకు సూచించారు. అధికారుల హెచ్చరికల నేపథ్యంలో అవసరమైతే తప్పా ప్రజలెవరూ బయటకు రావద్దన్నారు. రోడ్లపై వర్షం నీరు నిలువకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలనీ కోరారు. వర్షానికి దెబ్బతిన్న రోడ్లను మరమతు చేయాలన్నారు. మాన్సూన్ బృందాలు, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలనీ విజ్ఞప్తి చేశారు.

## మొంథా తుఫాన్ ప్రభావితులకు సహాయం అందించాలి

### బిజెపి కార్యకర్తలకు పిలుపు

### బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): ఆంధ్రా, తెలంగాణ సరిహద్దు ప్రాంతాల్లో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల రాష్ట్రంలోని పలు ప్రాంతాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వరద ప్రభావిత ప్రజలకు సహాయంతో పాటు ఉపశమన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు బిజెపి కార్యకర్తలకు పిలుపునిస్తూ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్లిష్ట సమయంలో బాధిత ప్రజలకు అండగా నిలబడి, ముఖ్యంగా పేదలు, రైతులు, దినసరి కూలీలు వంటి జీవనోపాధి కోల్పోయిన వారికి తక్షణ సహాయం చేరేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇది బిజెపి కార్యకర్తల ప్రధాన బాధ్యత అని చెప్పారు. కార్యకర్తలు స్థానిక అధికారులతో, విపత్తు నిర్వహణ బృందాలతో, స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకుని అవసరమైన చోట ఆహారం, పునరావాసం, వైద్య సహాయం మరియు అవసరమైన సరఫరాలు అందించాలనీ కోరారు.

# రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కాచిగూడలో వధువుకు పుస్తే మెట్టలు అందజేస్తాం

## అనంతరం వధూవరులకు కానుకలు సమర్పణ



హైదరాబాద్, అక్టోబర్ 29(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కాచిగూడ కార్యాలయంలో మహాసభ పుస్తే మెట్టల కన్వీనర్ దండు నరేందర్ చేతుల మీదుగా కుమారి ఆకుల భవాని వివాహ నిమిత్తం నిజాంపేట్ మండల అధ్యక్షుడు దేశెట్టి రాజు మరియు వరదరాజ ప్రతిపాదనలకు కుమారి భవాని సోదరుడు ఆకుల ప్రసాద్ మరియు దేశెట్టి రాజులకు రెండు గ్రాముల పూస్తే ఒక తులం మెట్టలు మరియు పట్టు చీరను అందజేశారు. ఈ కల్యాణానికి ప్రధాన దాతలు పిల్లి శ్రీనివాస్ రావు 5000, మామిన్ల రోజా రాణి అశోక్ 2000, కావేటి అజయ్ కుమార్ 1000, సకుర్ ఉదయ్ చందర్ 500, ఎన్గుల హరీష్ 1000, బురిశెట్టి మహేందర్ కుమార్ 1116, బండారు జ్యోతి 1000-మరియు రెండు పట్టు చీరలు వారి కుటుంబం ఆయు ఆరోగ్యాలతో ఉండాలని మహాసభ కోరుకుంటూ, ఈ కార్యక్రమంలో మహాసభ పూస్తే మెట్టల కన్వీనర్ దండు నరేందర్, నిజాంపేట్ మండల అధ్యక్షుడు దేశెట్టి రాజు మరియు ఆకుల ప్రసాద్, మహాసభ ఈసీ సభ్యులు గండు సతీష్, కావేటి అజయ్ కుమార్, బండారు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఎన్నికలలో ప్రచారంలో ఆలేరు నియోజకవర్గ నేతలు

హైద్రాబాద్ (వాయిస్ టుడే):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య పిలుపుతో ఆలేరు నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో యూసుఫ్ గూడా లోని బోరబండ డివిజన్ బూత్ నెంబర్ 167 లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ బోరబండ డివిజన్ బూత్ నెంబర్ 167 కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గుండ్లపెల్లి భరత్ గౌడ్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పాల్గొన్నారు.



## సమరయోధురాలు కనకమ్మ సేవలు మరవలేనివి: ఏఎంసి చైర్మన్ తిరుపతిరెడ్డి

తొర్రూరు, అక్టోబర్ 29 వాయిస్ టుడే : స్వాతంత్ర సమరయోధురాలు కమలమ్మ సేవలు మరువలేనివని, ఆమె ఆదర్శ జీవితం గడిపి ప్రజల గుండెల్లో నిలిచారని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షంగౌడ్ మాతృమూర్తి తాళ్ల పెల్లి కనకమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం డివిజన్ కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని వారి స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులను ఏఎంసి చైర్మన్ తిరుపతి రెడ్డి పరామర్శించారు. కనకమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.బిక్షం గౌడ్ ను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఉన్న ఒక్క జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ఆ కోవకు చెందిన మాతృమూర్తి కనకమ్మ అని తెలిపారు.ఆమె భర్త మరణించినా అధైర్య పడకుండా విలువలు,క్రమశిక్షణతో సంతానాన్ని కాపాడి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.అకాల మరణం తీరని లోటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,బిజ్జాల వరప్రసాద్, తన్నేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జీపీఓ సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక



తొర్రూరు, అక్టోబర్ 29 వాయిస్ టుడే : తొర్రూరు మండల గ్రామ పాలనాధికారుల (జీ పీ ఓ) మండల నూతన కమిటీని బుధవారం డివిజన్ కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. నూతన మండల అధ్యక్షులుగా బండి విజయకుమార్, ప్రధాన కార్యదర్శిగా కొక్కు రవి, ఉపాధ్యక్షులుగా జెల్ల స్రవంతి, కోశాధికారిగా పెండెం రేణుక, సభ్యులుగా ఎస్కే జానీ, జి. అచ్చయ్య, ఏ. ప్రసన్నకుమార్, సుంకరి సుధాకర్, కొడుదుల నారాయణ, తప్పెట్ల వెంకన్న, గుర్రాల విద్యాసాగర్, సిద్ధన బోయిన రమేష్, జి. లావణ్య, బి. లలితలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ పాలకవర్గాన్ని తహసిల్దార్ గడీల శ్రీనివాస్ అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవిలు మాట్లాడుతూ ప్రభుత్వం జిపిఓల నియామకంతో భూ సమస్యలను పరిష్కరించనుందని, ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పనిచేస్తామని తెలిపారు. జిపిఓల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రామ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండండి

### తహశీల్దార్ సునీతా ఎలిజబెత్

ముదిగొండ మండలం అక్టోబర్ 29 వాయిస్ టుడే : మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున జిల్లా కలెక్టర్ ఆదేశాలానుసారంగా పంచాయతీ కార్యదర్శులు గ్రామంలో వర్షాల కారణంగా ఎవరు బయటకు వెళ్ళకుండా చూడాలని తహసీల్దార్ సునీతా ఎలిజబెత్ అన్నారు ఈ సందర్భంగా పండ్రేగుపల్లి మున్నేరు పరిసర ప్రాంతాలను పరిశీలించారు అలాగే వ్యవసాయ పనులకు గాని, చేపలు పట్టుటకు గానీ, పశువులను తీసుకొని గాని ఎవరూ వెళ్లరాదని, పాత ఇండ్లలో, కూలిపోయే ఇండ్లు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాలని లేదా స్కూల్ లేదా గ్రామ పంచాయతీలో షెల్టర్ లలో ఉండాలని చాటింపు వేయించాలని అన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పరిపాలన అధికారులు అందరూ హెడ్ క్వార్టర్స్ లో ఉండండి మరియు సంబదిత లైన్ డిపార్ట్మెంట్ హెడ్ క్వార్టర్ లో ఉండి ఎప్పటికి అప్పుడు పర్యవేక్షణ చేయాలని తెలియజేశారు. వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి, జానిమియా గ్రామ పంచాయతీ కార్యదర్శి తులసి రామ్ ఉన్నారు.

# పాత్రికేయ స్వాప్నికుడి జీవితం – నిరంతర అక్షర యజ్ఞం

### పాత్రికేయ విలువలకు చెరగని తలమానికం వినయ కుమార్....

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి



సికింద్రాబాద్, సెప్టెంబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): 23 ఏళ్ల క్రితమే యువకుడిగా కలం పట్టి 72 సంవత్సరాలుగా నిర్విరామంగా రాస్తున్న కలం ఎస్ వినయ కుమార్, తృప్తే ఎరుగని ఆయన కలం నిజాయితీ, నిబద్ధత, కచ్చితత్వం, నిష్పాక్షికత, సామాజిక బాధ్యత పాత్రికేయ విలువలకు చెరగని తలమానికంగా నిలిచిన వ్యక్తిత్వాన్ని ఆవిష్కరించే అవకాశం ఇచ్చిన వినయకుమార్ కు కృతజ్ఞతలు అని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాధారాణి తెలిపారు. ఈ మేరకు బుధవారం బాగా లింగంపల్లిలోని సుందర విజ్ఞాన కేంద్రంలో పేపర్ బాయ్ టు ఎడిటర్ గా ఎదిగిన వినయ కుమార్ జీవిత చరిత్ర ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాదారాణి మాట్లాడుతూ కలాన్ని కాలాన్ని రచన జీవితాన్ని కమ్యూనిజాన్ని నమ్ముకున్న జీవితం ఆయనదనీ, విద్యార్థి ఉద్యమం లో మార్క్సిజం పట్ల ఆచంచలమైన విశ్వాసం సిపిఎం విధానాల పట్ల నిబద్ధత ఆయన జీవితం కొనసాగిందని అన్నారు. సకల కలల పట్ల అవగాహన కలిగి ఉన్నారని అన్నారు వినయ్ కుమార్ కి విలువలే వారికి ఆభరణాలు విలువలు తప్పని విల్లు కనుకనే పాత్రికేయ వృత్తికి నిఘంటువుగా భాసిల్లిన మహోన్నతుడని అన్నారు. చైర్మన్ అప్ మీడియా చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పత్రికా రంగం యుద్ధ భూమి వంటిది అందులో పని చేసే పాత్రికేయులు నిబద్ధతతో కూడిన ఒక సైనికులు సైనికుల చేతుల్లో తుపాకీ ఉంటుందనీ, పాత్రికేయుల చేతుల్లో కూడా అంతే బలం కలిగిన కలాలు అలాంటివే అని అన్నారు. అప్రమత్తతగల సమర్థుడైన జర్నలిస్టు ప్రూఫ్ రీడింగు నుంచి పేజీ మేకప్ వరకు పరిశోధనాత్మక జర్నలిజం నుంచి మకుటాయమాన అనువాద రచనల వరకు పరిణితి చెందిన రచయిత ఎస్ వినయ్ కుమార్ అని అన్నారు. అనేక యువ రచయితలకు రెక్కలు తొడిగి ఎందరినో ఎగరేసిన గాడ్ ఫాదర్ మల్టిపుల్ ఎడిటర్ అని అన్నారు. నమస్తే తెలంగాణ మాజీ ఎడిటర్ అల్లం నారాయణ మాట్లాడుతూ ఒక మంగలి వృత్తి పేపర్ బాయ్ నుండి ఎడిటర్ కావడం విశేషం అని, కులాంతర వివాహం చేసుకోవడం దైర్య సాహసాలతో కూడినదని చెప్పారు. సాంస్కృతిక, సేవ కార్యక్రమాల కేంద్రం గా తీర్చి దిద్దారని అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి కదిలే విజ్ఞాన సర్వస్వం అని అన్నారు

సాహిత్య బలం విషయ పరిశీలనం, చరిత్ర తులనం, స్వతంత్ర బుద్ధి,తన రచనలన్నింటిలో వ్యక్తమవుతాయి అని అన్నారు. మాజీ సమాచార హక్కు కమీషనర్ మాడభూషి శ్రీధర్ మాట్లాడుతూ ఒక పాత్రికేయ స్వాప్నికుడి , అక్షర యజ్ఞం అతని జీవితం ఇది పాత్రికేయ మిత్రులకు ఈ పుస్తకం అపురూప సమాచార విందు అని కొనియాడారు. తన జీవితాన్ని సిరా గా మలిచి రాసిన పుస్తకం అని అన్నారు. తన డ్రైవర్ ని కూడా సొంత బిడ్డ గా చూసిన వైనం ఎస్వీ కే సిబ్బందిని ఎవరిని అడిగితే చెప్పిన మాటలు అబ్బురపరిచాయి అని అన్నారు. మాజీ ప్రజాశక్తి సంపాదకులు తెలకపల్లి రవి మాట్లాడుతూ ప్రతి పత్రికకు ఎడిటర్ అనేవారు అత్యంత కీలకమైన వ్యక్తి , ప్రధాన బాధ్యత కలిగిన వారు ముఖ్యమైన వ్యక్తిగా ఉండటం కన్నా మంచి వ్యక్తిగా సామాజిక దృక్పథం కలిగి ఉండడం ప్రధానం ఇది జగత్ జీవన తాత్వికత అని అన్నారు.ఆ మంచి వ్యక్తి వినయ కుమార్ అని తన రచన ఉత్తమ విలువల అధ్యయనాలు పాఠకుల ముందు ఉంచుతుందని ఒక మంచి నవల లా సాగుతూ అరుదైన ఫోటోలు అద్భుత సమాచార కరదీపిక అని అభివర్ణించారు. సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఎడిటర్ అనే వారు అనుభవజ్ఞులైన నిపుణులైన వైద్యులతో సమానమని అంత నిశితంగా పరిశీలించి వార్తను ప్రచురించే వారిని అన్నారు.

## కుండల తయారీలో కుమ్మరులకు నైపుణ్య శిక్షణ



మాడుగుల పల్లి అక్టోబర్ 29 (వాయిస్ టుడే): కుంబార్ స్వశక్తి కరణ్ కార్యక్రమంలో భాగంగా గ్రమోద్యోగ్ వికాస్ యోజన 2025 to 2026 సంవత్సరానికి గాను కుమ్మరి సారే నైపుణ్యాభివృద్ధి శిక్షణను కేంద్ర ప్రభుత్వ ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ కేంద్ర సూక్ష్మ లగు మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇంచార్జి దుపాడు హరికృష్ణ ట్రైనర్ ఎర్ర శివ ప్రసాద్ లు తెలిపారు స్థానికంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నల్లగొండ జిల్లా పరిసర ప్రాంత కుమ్మరులకు ఈనెల 27-10-2025 నుండి 05-11-2025 వరకు వేములపల్లి మండల కేంద్రం లోని కుమ్మరి వాడలో శిక్షణ ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ట్రైనింగ్ సర్టిఫికెట్ తో పాటు పోటరీ వీల్ కుండల తయారీ యంత్రం అందించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా వేములపల్లి ,మాడుగులపల్లి మండల కుమ్మరులు పాల్గొని ఇట్టి అవకాశాన్ని కుమ్మర కులస్తులు సద్వినియోగించుకోవాలని కోరారు

## రక్తదానం చేసిన ఎస్ఐ కృష్ణయ్య



మాడుగుల పల్లి అక్టోబర్ 29 (వాయిస్ టుడే): పోలీసుల అమర వీరుల వారోత్సవాల్లో భాగంగా మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరంలో మాడుగుల పల్లి ఎస్ఐ పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ కృష్ణయ్య మాట్లాడుతూ రక్త దానం చేయడం అంటే మరో ప్రాణాన్ని కాపాడటమేనని అన్నారు. ఇట్టి రక్తదాన శిబిరానికి తన సిబ్బందితోపాటు స్థానిక యువకులు రక్తదానం చేయడం పట్ల ఎస్సై వారిని ఈ సందర్భంగా అభినందించారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి డిఎస్పి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.




## షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో మైక్రోసాఫ్ట్ అనుసంధానంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మరియు VDC కమిటీ ఆధ్వర్యంలో "కమ్యూనిటీ ఫేస్ట్"

చేవెళ్ల..అక్టోబర్ 29(వాయిస్ టుడే) షాబాద్ మండలం హైతాబాద్ గ్రామంలో మైక్రోసాఫ్ట్ అనుసంధానంతో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మరియు VDC కమిటీ ఆధ్వర్యంలో "కమ్యూనిటీ ఫేస్ట్" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామాల్లో ఉన్న మహిళలకు, యువతకు రోజువారీగా సంబంధించిన వృత్తిలో వారికి అవసరమయ్యే పరికరాలు కుట్టు మిషన్లు, కూరగాయల బండ్లు, ప్లంబర్ కిట్, ఎలక్ట్రిషన్ కిట్లు, డ్రై క్లీనింగ్ మెషిన్ మరియు ఐరన్ బాక్స్ లబ్ధిదారులకు చేవెళ్ల శాసనసభ్యుడు కాలే యాదయ్యతో కలిసి అందజేసిన రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మైక్రోసాఫ్ట్ లీడర్షిప్ టీం చందన , గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, మాజీ ఎంపిటీసీ చెన్నయ్య, మాజీ సర్పంచులు కాజ మియా, జనార్దన్ రెడ్డి, నాయకులు స్వామి, శ్రీనివాస్,రమేష్, యాదయ్య, జానీ మియా, శేఖర్,కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



చేవెళ్ల స్థానిక శాసనసభ్యుడు కాలే యాదయ్య శంకర్ పల్లి పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో శంకర్ పల్లి మునిసిపాలిటీ, మండలం మరియు చేవెళ్ల ఎంపిడిఓ కార్యాలయంలో చేవెళ్ల మునిసిపాలిటీ మరియు మండలానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన ఒకకోటి నలబై ఒక్క లక్షలవిలువ గల 141 కళ్యాణ లక్ష్మి / షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.

# మొంథా తుఫాన్ బీభత్సం



### వరంగల్ రైల్వే స్టేషన్లో నీట మునిగిన రైలు పట్టాలు

### ఎక్కడికిఅక్కడే నిలిచిపోయిన పలు రైళ్లు

### మరి కొన్ని దారి మళ్లింపు.

### నగరంలో ఎడతెరిపి వర్షం

వరంగల్ ( వాయిస్ టుడే ) అక్టోబర్ 29 : తుపాను మొంథా ప్రభావంతో ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రాంతంలో అలాగే వరంగల్ నగరంలోని అన్ని ప్రాంతాలు అల్లకల్లోలంగా మారాయి. వాతావరణ శాఖ వరంగల్, హనుమకొండ, జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వరంగల్ జిల్లా కళ్ళడలో అత్యధికంగా 34 సెంటీమీటర్ల వర్షం నమోదయింది ఎడతెరిపి లేని వర్గాల ధాటికి వరంగల్, హనుమకొండ నగరాల్లోని ప్రధాన రోడ్లు, కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీటమునగగా, సాధారణ జనజీవనం పూర్తిగా స్తంభించింది. అత్యవసర పనులు మినహా ప్రజలు బయటకు రావడానికి సాహసించడం లేదు. స్కూళ్లకు సెలవు, కంట్రోల్ రూమ్లు ఏర్పాటుభారీ వర్షాల దృష్ట్యా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,రైతులు, అధికారులను పూర్తి స్థాయిలో అప్రమత్తం చేశారు. భారీ వర్షాల కారణంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించారు. రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లా, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, క్షేత్ర స్థాయిలో సహాయక చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని కలెక్టర్ సూచించారు. ప్రజల అత్యవసర సహాయార్థం జిల్లా యంత్రాంగం కంట్రోల్ రూమ్ నంబర్లను ఏర్పాటు చేశారు.






## శిధిలావస్థకు చేరిన బస్టాండ్ బిల్డింగ్ స్థానంలో కొత్త భవనం నిర్మించాలి

**బస్ స్టాండ్ వద్ద సీపీఎం ధర్నా నాయకుల అరెస్ట్**

**బస్ స్టాండ్ అభివృద్ధికి సింగరేణి కేటాయించిన నిధులు ఏమయ్యాయి**

**సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు**

భద్రాద్రి కొత్తగూడెం (వాయిస్ టుడే) అక్టోబర్ 29: శిథిలావస్థకు చేరిన పాత బస్టాండు స్థానంలో కొత్త బస్టాండ్ భవనాన్ని నిర్మించాలని సిపిఎం టౌన్ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ఉన్న బస్టాండ్ శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదం ఉందనీ, దీనివలన బస్టాండ్ లో పనిచేసే సిబ్బంది ప్రయాణికులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనీ ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం వస్తె భవనం కురుస్తుందనీ,పై కప్పు పెచ్చులు ఊడిపోతున్నాయని, గోడలు బీటలు వారుతున్నాయని అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. శిథిలావస్థకు చేరిన పాత భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు.కొత్తగూడెం నుండి గ్రామాలకు బస్ సౌకర్యాలు లేవని,గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.బస్టాండ్ ఆవరణలో ఉన్న సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేయకపోవడం వలన దొంగల బెడద ఎక్కువైపోయిందనీ దీనివలన ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బస్టాండ్ అభివృద్ధి కొరకు సింగరేణి సంస్థ కేటాయించిన పద్నాలుగు కోట్ల రూపాయలు ఎందుకు ఖర్చు పెట్టలేదని ప్రశ్నించారు.బస్టాండ్ అభివృద్ధి కొరకు కేటాయించిన నిధులు ఖర్చు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని, జిల్లా కేంద్ర బస్ స్టాండ్ గా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ట్రాఫిక్ ఇంచార్జ్ విజయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు ధర్నా వద్దకు వచ్చి నాయకులను అరెస్ట్ చేసి ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ కి తరలించారు.సమస్య పరిష్కారం కోసం ఆందోళన చేస్తుంటే అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ నాయకులు వై వెంకటేశ్వరరావు జి రాజారావు అభిమన్యు జలాల్ సతీష్ సలీం రాములు సంధ్య రఘు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు



## అకాల వర్షానికి ఆగమైన రైతాంగాన్ని ఆదుకోవాలి

**రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు**

వేములపల్లి అక్టోబర్ 29 (వాయిస్ టుడే) : వేములపల్లి మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో అకాల వర్షానికి చేతికొచ్చిన పంట పొలాలను పరిశీలించిన రైతు సంఘం సిపిఐ ఎం పార్టీ బృందం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులువీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వేములపల్లి మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఈ అకాల వర్షం మంతా తుఫాను తాకిడికి రైతాంగం పెట్టిన వరి పొలాలు 80 శాతం వరి పొలం నేలకొరకడం జరిగినది. రైతాంగం పూర్తిగా పెట్టిన పెట్టుబడి నష్టపోవటం జరిగింది. దీంతో కుటుంబంలో చేతికొచ్చిన కొడుకు నేల కొరికితే ఆ కుటుంబానికి ఎంత బాధ ఉంటుందో అలాగే ఇక 10 రోజులలో పొలం కోతకు వచ్చినటువంటి పొలాలు ఈ అకాల వర్షానికి నేలమట్టం కావడం జరిగిందిఅని అన్నారు. రైతులు కూడా తీవ్ర ఆవేదనతో తీరని నష్టంతో బాధపడుతున్నటువంటి పరిస్థితి నెలకొన్న రైతాంగం ఈ పంట పండించడానికి ముందు యూరియా దొరకక కూడా చాలా ఇక్కట్లు పడి తెచ్చుకున్న పరిస్థితి ఉన్నది. కానీ చేతికొచ్చిన పంట నేలపాలయ్యేసరికి పూర్తిగా రైతాంగం కంటనీరు పెట్టుకొని వలవల ఏడుస్తున్న పరిస్థితి కనిపిస్తున్నది ప్రభుత్వాలు రైతులను ఆదుకోవటానికి రైతు వారిగా మండల వ్యాప్తంగా సర్వే చేయించి వారికి ఎకరం ఒక్కంటికి 30వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలి అని అన్నారు. అలాగే బ్యాంకులలో తీసుకున్నటువంటి క్రాప్ లోను పూర్తిగా మాఫీ చేయాలి అలా చేసినప్పుడే నష్టపోయిన రైతుని ఆదుకున్నట్లు అవుతుంది అని అన్నారు కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్ రెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్, జిల్లా ఐద్వా సహాయ కార్యదర్శి మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన రైతు సంఘం జిల్లా నాయకులు పాల్వాయి రామ్ రెడ్డి సిపిఎం పార్టీ మండల నాయకులు అని రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అని రెడ్డి మాధవి పుట్టరేనయ్య ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ రైతులు సైదులు అని రెడ్డి వెంకట్ రెడ్డి మోదుగు భూపతిరెడ్డి బిక్షం తదితరులు పాల్గొన్నారు



## జీవనోపాధులలో భాగంగా కౌజు పిట్టల యూనిట్ల గ్రౌండింగ్

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాలు**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 29: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాల మేరకు జీవనోపాధుల అభివృద్ధి కార్యక్రమాల కింద జిల్లాలో ఎక్కువ సంఖ్యలో కౌజు పిట్టల యూనిట్లను గ్రౌండింగ్ చేయాలనే లక్ష్యంతో చర్యలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామంలో కౌజు పిట్టలు పోటేళ్ల పెంపకం యూనిట్లను గ్రౌండింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ (డి పి యం) సుమక్క, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ (ఏపిఎం) వెంకయ్య, మండల ఏపిఎం వరంకటేశ్వరరావు సీసీలు పాల్గొన్నారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణి భవిష్యత్

**ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు**

**విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి భేష్**

**విజిలెన్స్ అవగాహన వారోత్సవాల సందర్భంగా మాజీ సీఎండీ ఎ.పి.వి.ఎన్.శర్మ**

**24 ఏళ్ల తర్వాత సింగరేణీయులను ఉద్దేశించి మాట్లాడటం ఆనందంగా ఉందని వ్యాఖ్య**

**సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు: సీఎండీ బలరామ్**



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే అక్టోబర్ 29శ్రీ ప్రతి పనిలో/ ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీ వి ఎన్ శర్మ పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎ.పి.వి.ఎన్.శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు. సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని, ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు.

ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎ.పి.వి.ఎన్.శర్మ అని ప్రశంసించారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని, ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు.

ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి వెంకన్న వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.



## స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ బిక్షాటన

వాయిస్ టుడే న్యూస్బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 29 : అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రం పాత బస్టాండ్ ఆవరణలో ప్రజలకు విద్యార్థుల సమస్యలను తెలుపుతూ వర్షంలో దోసెడు పట్టి భిక్షాటనతో నిరసన వ్యక్తం చేశారు.



## బద్ది పోచమ్మతల్లికి భక్తి శ్రద్ధలతో బోనాలు

వాయిస్ టుడే న్యూస్బీ రాజన్న సిరిసిల్ల జిల్లాబీ అక్టోబర్ 29: వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి ఆలయానికి అనుబంధంగా ఉన్న బద్ది పోచమ్మ ఆలయానికి మంగళవారం భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ఇష్టమైన బోనాలను నైవేద్యంగా సమర్పించి, సేవలో తరించారు. భక్తులు అమ్మవారిని చల్లగా చూడాలని వేడుకున్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు బోనాలు నెత్తిన పెట్టుకున్న భక్తులతో కనువిందు చేశాయి. సోమవారం స్వామివారిని, మంగళవారం అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.

## వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బీజేపీ నేతల హర్షం

**రాజకీయాలు ఎన్నికల వరకే... అభివృద్ధి చేయడమే మాపార్టీ సిద్ధాంతం**

**సిఎస్ఆర్ నిధులతో కోటి రూపాయల పరికరాలు ప్రభుత్వ ఆసుపత్రికి అందజేత**

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కి కృతజ్ఞతలు తెలిపిన నేతల**




వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా, అక్టోబర్ 29: వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సేవలపై బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ సహకారంతో కోటి రూపాయల సిఎస్ఆర్ నిధులనుంచి ఆసుపత్రికి వివిధ పరికరాలను అందించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు వాటిని పరిశీలించి మాట్లాడుతూ రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజలకు అభివృద్ధి చేయడమే మా బీజేపీ పార్టీ సిద్ధాంతమని వారు వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఆసుపత్రికి అందించిన వివిధ పరికరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దీనికి సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అల్లాడి రమేష్ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి వేములవాడ పట్టణాధ్యక్షులు రాపల్లి శ్రీధర్ మరియు వేములవాడ రూరల్ అధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షులు బుర్ర శేఖర్ గౌడ్ మరియు కొనరావుపేట మండల అధ్యక్షులు మీరాల్కర్ బాలాజీ చందుర్తి మండల అధ్యక్షుడు మోకిలి విజయేందర్ వేములవాడ పట్టణ మాజీ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 35వేలు నష్టపరిహారం చెల్లించాలి

**రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి**



హుజూర్ నగర్, అక్టోబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి : మొంథాతుఫానుతో పంటలు తీవ్రంగా,నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 35వేల నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పల్లె వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం హుజూర్ నగర్ పరిసర ప్రాంతాల్లో తుఫానుకు నీట మునిగి,నేలమట్టమైన పంట పొలాలను రైతు సంఘం, ప్రజాసంఘాల బృందంతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నీట మునిగిన పొలాలను చూస్తుంటే కడుపు తరుక్కుపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వానాకాలం నాట్లు వేసింది మొదలు నిన్న మొన్నటి వరకు యూరియా కొత్తతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రైతాంగం అష్ట కష్టాలు పడి పంటలను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమించారన్నారు. తీరా 15 20 రోజుల్లో పంటలు చేతికొస్తుందన్న దశలో తుఫానుతో రైతు ఆశలు నీరుగారి పోయాయన్నారు. రైతాంగం ఆవేదన తీర్చలేనిదని వెంటనే వ్యవసాయ,రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నీట మునిగిన,పడిపోయిన పంట పొలాలను పరిశీలించి సర్వేనెంబర్ వారిగా,రైతుల వారీగా పేర్లను నమోదుచేసి,నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రభుత్వం ఎకరాకు 35 వేలు నష్టపరిహారం చెల్లించాలని, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతాంగానికి,జిల్లాలో ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ఐకెపి కేంద్రాలలో తడిసి ముద్దవుతున్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.పంట పొలాలను పరిశీలించిన వారిలో కౌలు రైతుల రాష్ట్ర కమిటీ సభ్యులు దుర్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ఉపాధ్యక్షులు హుస్సేన్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,రైతు సంఘం జిల్లా నాయకులు రేపాకుల మురళీ,జిఎంపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పాశం వెంకటనారాయణ,రైతు సంగం నాయకులు చిన్నం వీరమల్లు, రేపాకుల వీరస్వామి, నకినబోయిన శంభయ్య, కుక్కడపు వెంకన్న, కుక్కడపు గోవిందు, నకినబోయిన కోటేశ్వరరావు,పంగా ,వెంకటి, గుగ్గిళ్ళ నరసింహారావు, మునిని శంభయ్య, రైతులు బొమ్మగాని సైదులు, సామల లక్ష్మారెడ్డి, నకినబోయిన శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 30 అక్టోబరు 2025

# అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగులో క్షేత్ర ప్రదర్శన

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి అక్టోబర్ 29 : తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం (జిల్లా ఏరువాక కేంద్రం), కరీంనగర్ వారి ఆధ్వర్యంలో బోయినపల్లి మండలం స్తంభం పల్లి లో అధిక సాంద్రత పద్ధతిలో ప్రత్తి సాగు విధానం " తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, కోఆర్డినేటర్ డా. హరికృష్ణ.బి. అధ్యక్షతన క్షేత్ర ప్రదర్శన మల్లారెడ్డి పత్తి పంటలో నిర్వహించడం జరిగింది. తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా. హరికృష్ణ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ, రైతులందరూ పత్తి పంటలలో వస్తున్న అధునాతన సాంకేతిక పరిజ్ఞాన్ని వినియోగించుకుంటూ అధిక దిగుబడులు సాధించే దిశలో రాజన్న సిరిసిల్ల జిల్లా పత్తి రైతులు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులను సాధించే %ఎణూూ% పద్ధతిలో పత్తి సాగుచేసుకోవాలని సూచించారు. డాక్టర్ వీరన్న, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత అధిక సాంద్రత పత్తి సాగు విధానం లో పాటించవలసిన మెళకువలు గురించి చెప్తూ, ఆసక్తి గల రైతులందరు ఈ పద్ధతిలో మొక్కల మధ్య దూరం 90ఐ15 సెంటిమీటర్లు లేదా 80ఐ20 సెంటిమీటర్ల ఎడంతో విత్తుకొని పత్తి సాగులో ఎకరాకు 29,630 లేదా 25000 మొక్కల సంఖ్యను పాటిస్తే వర్షాధారంగా సుస్థిర దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. అలాగే పంట శాఖీయ దశ పెరుగుదల నియంత్రణ కు పత్తి విత్తిన 45 రోజుల దశలో ఒకసారి మేపిక్వాట్ క్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి 1.0 మి.లీ. కలిపి పిచికారీ చెయ్యాలి. అలాగే పంట 60-70 రోజుల దశలో మరొకసారి



పిచికారి చేసినట్లయితే మొక్క శాఖీయ దశ పెరుగుదల నియంత్రణలో ఉండటమే కాకుండా మొక్క గుబురుగా పెరగకుండా కాయ బరువు పెరుగుతుందనీ తెలిపారు.మిగిలిన యాజమాన్య పద్ధతులు మామూలు ప్రత్తి సాగులో ఉన్న విధంగానే ఉంటుంది. అదిక సాంద్రత ప్రత్తి సాగుకు (90 %ఞ% 15 సెం.మీ. ఎడంలో) ఎకరానికి సుమారుగా 2 నుండి 3 కిలోల విత్తన మోతాదు అవసరం ఉంటుంది. సాధారణ ప్రత్తిలో ప్రత్తిని 3-4 సార్లు తీయడం జరుగుతుంది., సరాసరి దిగుబడి 8 క్వింటాల్లు,కూలీల ఖర్చు ఎక్కువ ఉంటుంది.అధిక సాంద్రత పద్ధతిలో ఒకటి రెండు సర్లకే పత్తి మొత్తం తీయడం జరుగుతుంది, కూలీల ఖర్చు తక్కువగా ఉంటుంది.పంట కాలం నవంబర్ డిసెంబర్ నెలల్లో పూర్తి అవడం వల్ల పత్తిలో గులాబీ రంగు పురుగు వ్యాప్తిని అరికట్టానికి తోడ్పడుతుంది. అలాగే ఇంకో పంటగా పెసర్లు, నువ్వులు వంటివి సాగు చేసుకుని రైతులు అధిక లాభం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమములో డాక్టర్. ఇ. రజనీకాంత్, వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్, డాక్టర్ డి. పద్మజ , ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం, వరంగల్, పులి లక్ష్మీపతి, ఆదర్శ రైతు మరియు రైతులు పాల్గొన్నారు.



## ఎంపీ ఈటలను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

కరీంనగర్,అక్టోబర్ 29(వాయిస్ టుడే):కరీంనగర్ జిల్లా తెలంగాణ ముదిరాజ్ మహాసభ నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ముదిరాజ్ ముద్దుబిడ్డ,ఎంపీ ఈటెల రాజేందర్ నుగౌరవపూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గీకురు రవీందర్ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి పండుగ నాగరాజు ముదిరాజ్,గౌరవ అధ్యక్షులు కోలకాని నరసయ్య ముదిరాజ్, ఉపాధ్యక్షులు బండారి నరేందర్ ముదిరాజ్,జెట్టి బాలయ్య ముదిరాజ్,అధ్యయన వేదిక కమిటీ అధ్యక్షులు బండారి భూమేష్ ముదిరాజ్,యువత అధ్యక్షులు రెడ్డి సురేష్ ముదిరాజ్,కోశాధికారి గుంటుక శంకర్ ముదిరాజ్,జిల్లా కార్యదర్శి కుంభ మల్లయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది అని, పూర్తిస్థాయి జిల్లా కమిటీని అతి త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు.




## బీమా సంస్థను మోసం చేసిన కేసులో నలుగురి అరెస్టు

భద్రాచలం: బతికున్న వ్యక్తి మరణించాడని తప్పుడు ధ్రువీకరణ పత్రం తీసుకుని బీమా సంస్థను మోసం చేసిన కేసులో నలుగురిని భద్రాచలం పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, సీఐ నాగరాజు కథనం మేరకు... నిందితులంతా బూర్గంపాడు మండలం వాసులే. ఇందులో చనిపోయారని ధ్రువీకరణ పత్రం తీసుకున్న వ్యక్తి, అతని భార్య ఈ మోసంలో భాగస్వాములు. ఏజెంట్ కుట్రపూరితంగా దీన్ని నడిపించగా వీరికి మరో వ్యక్తి సహకరించాడు. బూర్గంపాడు మండలం భాస్కర్‌నగర్‌కు చెందిన భూక్యా శ్రీరాములు బతికి ఉన్నా.. మరణించినట్లు నకిలీ ధ్రువీకరణ పత్రాన్ని సృష్టించారు. ఇతని పేరిట ఉన్న బీమా సొమ్ము రూ.10 లక్షలు తీసుకుని పంచుకున్నారు. ఇందులో శ్రీరాములు, ఇతని భార్య రాధ, భాస్కర్‌నగర్‌కు చెందిన భూక్యా లక్ష్మా, బూర్గంపాడు మండలం నాగినేనిప్రోలురెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ షేక్ యాకూబ్ పాషా ఉన్నారు. ఈ నలుగుర్ని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు తెలిపారు. మిగిలిన ముద్దాయిలు దుర్గారావు, ఈ సంఘటనతో సంబంధం ఉన్న ఇంకొంత మంది నిందితుల కోసం పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయని వెల్లడించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన సుడా చైర్మన్

**లెక్చరర్లకు తగు సూచనలు చేసి విద్యార్థినులకు భరోసా కల్పించారు**



కరీంనగర్,అక్టోబర్ 29(వాయిస్ టుడే):గంగాధర మండలం కురిక్యాల ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఘటన దృష్ట్యా కరీంనగర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి లెక్చరర్లు,సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించి విద్యార్థినులకు భరోసా కల్పించారు.కళాశాలలో వసతులపై ప్రిన్సిపాల్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం విద్యకు వైద్యానికి ప్రాధాన్యత ఇస్తుందని, సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాయంత్రం విద్యార్థినులు ఇంటికి వెళ్లే సమయంలో మెయిన్ గేటు వద్ద ఆకతాయిలు ఇబ్బంది పెడుతున్నారని విద్యార్థినులు సుడా చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే పోలీసు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు పోలీసులు మెయిన్ గేటు వద్ద పర్యవేక్షణ చేసి విద్యార్థినులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.డిఈవో గంగాధర్,ప్రిన్సిపాల్ నిర్మల, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, లెక్చరర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**బిజెపి సీనియర్ నాయకులు, స్టాచు ఆఫ్ యూనిటి ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్**

కరీంనగర్,అక్టోబర్ 29(వాయిస్ టుడే): అక్టోబర్ 31 సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతిని పురస్కరించుకొని పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి నగర బిజెపి పశ్చిమ జోన్ బిజెపి బాధ్యులందరూ కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకులు,స్టాచు ఆఫ్ యూనిటి ప్రోగ్రాం జిల్లా కన్వీనర్ గుజ్జ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. కరీంనగర్లో బిజెపి పశ్చిమ జోన్ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గుజ్జ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు.ప్రధానంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో ఐక్యత మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.31వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు కరీంనగర్లోని తెలంగాణ చౌక్ నుండి ఈ ఐక్యత మార్చ్ ప్రోగ్రాం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అందరూ పాల్గొని ప్రోగ్రాంలో సక్సెస్ చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, పశ్చిమ జూన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, నరహరి లక్ష్మారెడ్డి,ఎన్నం ప్రకాష్, బండ రమణారెడ్డి,బేతి మహేందర్ రెడ్డి, బండారు శ్రీనివాస్,తిరుమల్ రెడ్డి, కొంగల రాజిరెడ్డి,సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాలేరుకు 15వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

కూసుమంచి: భారీ వర్షాలు కురుస్తుండటంతో పాలేరు జలాశయానికి బుధవారం వరద పోటెత్తింది. ఉదయం వరకు 1,000 క్యూసెక్కులుగా చేరిన వరద మధ్యాహ్నం నుంచి భారీగా పెరిగింది. రాత్రి 10 గంటల సమయానికి 15వేల క్యూసెక్కుల వరద చేరుతోంది. ఫలితంగా 23 అడుగుల మట్టానికి నీరు చేరింది. అధికారులు ముందుగానే అప్రమత్తమై ఫాలింగ్ గేట్లు ఎత్తి ఉంచారు. 24 గేట్ల ద్వారా సుమారు 6వేల క్యూసెక్కుల వరద దిగువకు ప్రవహిస్తోంది. సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసిన వర్షాలతో పాలేరు ఏటికి వరద పోటెత్తిన నేపథ్యంలో నీటి పారుదల శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, ఈఈలు రమేశ్‌రెడ్డి, వెంకట్రాం తదితరులు జలాశయాన్ని సందర్శించారు. వర్షం కొనసాగితే ఇన్‌ఫ్లో 20వేల వరకు చేరవచ్చని అంచనా వేశారు.



## కృష్ణా నదిలో గల్లంతైన వలలు పడవలు

**ఏడాదిలోనే రెండుసార్లు గల్లంతు**

**ప్రభుత్వం వలలు కోల్పోయిన మత్స్యకారులను ఆదుకోవాలి**

**మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ**

నాగార్జునసాగర్ అక్టోబర్ 29 వాయిస్ టుడే ప్రతినిధి: నాగార్జునసాగర్ లో మొంథా తుఫాను ప్రభావం తో కృష్ణా నదిలో గల్లంతైన మత్స్యకారుల వలలు పడవలు,బుధవారం నాగార్జునసాగర్ మత్స్యకారులు తెలిపిన వివరాల ప్రకారం నందికొండ మున్సిపాలిటీ పరిధిలో మొంథా తుఫాను తీవ్రంగా కొనసాగుడంతో కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో కృష్ణమ్మ అలలు భారీగా ఎగిసపడడంతో మంగళవారం సాయంత్రం నుంచి కృష్ణ నదిలో చేపల వేటకు వెళ్లేందుకు వీలు కాకపోవడంతో బుధవారం సాయంత్రం నది ప్రాంతం వద్దకు వెళ్లి చూడగా నదిలో చేపల కోసం వేసిన వలలు అలాగే నది ఒడ్డున పెట్టిన వలలు పడవలు మర బోట్లు గల్లంతయినట్లు తెలిపారు,ఈ సందర్భంగా నాగార్జునసాగర్ మత్స్యకారుల సంఘం అధ్యక్షులు రమణ మాట్లాడుతూ నాగార్జునసాగర్ కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో చేపల వేట చేస్తూ సుమారు రెండు వేల మంది మత్స్యకారులు జీవనం కొనసాగిస్తున్నామ న్నారు,ఈ ఏడాది లో ఆగస్టు నెలలో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు రావడంతో ఆ వరద తాకిడికి మత్స్యకారుల వలలు పడవలు కృష్ణా నదిలో గల్లంతయ్యాయి,మరల మంగళవారం సాయంత్రం వచ్చిన మొంథా తుఫాను కారణంగా మరోసారి భారీగా వలలు పడవలు అలల తాకిడికి గల్లంతయ్య అన్నారు,ఈ ఏడాదిలో రెండుసార్లు వలలు పడవలు గల్లంతు కావడంతో మరింత ఆందోళనకు గురయ్యామన్నారు,ఈ నేపథ్యంలో ప్రభుత్వం మత్స్యశాఖ అధికారులు స్పందించి నష్టపోయిన మత్స్యకారులకు వలలు పడవలు,అందించి మా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు,ప్రతి ఏడాది కృష్ణానదిలో అనేకమంది వలలు పడవలు కోల్పోతున్నాం,గత ఏడాదిలో మత్స్యకారుల సంగం ఇంజన్ బోటు నదిలో గల్లంతయింది,కానీ మత్స్యశాఖ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ఎలాంటి స్పందన లేదు,కనీసం ఈసారైనా మా మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలి ఆయన అన్నారు,వలలు పడవలు కోల్పోయిన వారు,ముసలయ్య ,అప్పలరాజు, సత్యరావు, రాజు, నాగరాజు, దేవుడు, యేసు, మసేను, రాజు, కాషరావు, రాజారావు, కొండ, శివ, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## మొంథా తుఫాన్ వల్ల ఉక్కిరిబిక్కిరి అవుతున్న రైతులు, పేద ప్రజలకు సహాయక చర్యలు ఏర్పాటు చేయాలి

**కొండ హరీష్ గౌడ్**



హుజూర్ నగర్ అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) : మొంథా తుఫాన్ ప్రభావంతో నిన్న రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్నటువంటి వానల వలన రైతులు మరియు సామాన్య ప్రజలు చాలా రకాల ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ అన్నారు తుఫాన్ ప్రభావం రాబోయే రెండు, మూడు రోజులు ఉంటుంది కాబట్టి అధికార యంత్రాంగం తక్షణమే స్పందించి సహాయక చర్యలను ప్రారంభించాలని దానిలో భాగంగా వెంటనే పునరావస కేంద్రాలను ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంతాలలో మరియు శిథిలావస్థ ఇండ్లలో ఉంటున్నటువంటి ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి వారికి వసతులు కల్పించాలని అదేవిధంగా చెరువులు, వాగులు పొంగుతున్నవి కాబట్టి రైతులని అప్రమత్తం చేసి వారిని పొలాల వైపుకు వెళ్లకుండా చూడాలని వీటితో పాటు మండల స్థాయిలో కాల్ సెంటర్ ని ఏర్పాటు చేసి అత్యయిక పరిస్థితుల్లో పేద ప్రజలు ఫోన్ చేస్తే సహాయం అందించే విధంగా ఏర్పాట్లు చేయాలని అలాగే ఈ రెండు రోజులు అధికారులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని ప్రభుత్వాన్ని మరియు అధికార యంత్రాంగాన్ని డిమాండ్ చేశారు.

## కుమారుడి పుట్టినరోజు సందర్భంగా అనాధ ఆశ్రమంలో అన్నదానం



హుజూర్ నగర్ అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ నియోజకవర్గం.గరిడేపల్లి మండలం సర్వారం గ్రామానికి చెందిన బరిగెల సతీష్ శ్యామల దంపతుల కుమారుడు బరిగెల కౌశిక్ పుట్టినరోజు వేడుకలను కోదాడ పట్టణ పరిధిలోని సేనగల రాధాకృష్ణ మానసిక వికలాంగుల అనాధాశ్రమంలో అనాధ పిల్లల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు.. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధ మానసిక వికలాంగుల పిల్లల మధ్య తమ కుమారుడి జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎంతోమంది అనాధలను చేరదీసి ఆశ్రయం కల్పిస్తున్న శనగల రాధాకృష్ణ ను సంస్థ సిబ్బందిని వారు అభినందించారు అదేవిధంగా 50 కేజీల రైస్ సంస్థ వారికి అందించడం జరిగింది అనాధ పిల్లలకు తన వంతు సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేద్దాం: దగ్గుపాటి బాబురావు



హుజూర్ నగర్ అక్టోబర్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణానికి చెందిన వెంకటేశ్వర్లు అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ జాయిన్ అవ్వగా డాక్టర్ రక్త పరీక్షలు చేసి రక్తం తక్కువగా ఉందని రక్తం ఎక్కించాలని చెప్పడంతో హుజూర్ నగర్ పట్టణంలో ఉన్న డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు కి బాధితులు ఫోన్ చేయటంతో వెంటనే స్పందించి రక్తదాత మాదాస్ శశి తో ఫోన్లో మాట్లాడి వెంటనే కోదాడ బ్లడ్ బ్యాంక్ పంపించి B పాజిటివ్ రక్తం ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ మనమిచ్చే రక్తం మరొకరి జీవితాన్ని కాపాడుతుందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టే అన్నారు డి ఎస్ ఆర్ ట్రస్ట్ తరఫున రక్తదాత శశికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.